Reg. No. 1118. ఏడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS TUESDAY, 9-5-1944 No 33

తన దేహస్థితి: గాంధీజీ అభయం

'నా ఆరోగ్యాన్నిగురించిగాని, నా ప్రాణాలను గురించిగాని విచారపడవద్దు'

"మందులు మాకులూ వద్దు- మర్దనచేస్తే జీవసత్వాలు అవేవస్తాయి"

పూనా, మే 7:

"నా ఆరోగ్యాన్నిగురించిగాని, నా ప్రాణాలనుగురించిగాని యోచనపెట్టుకొని మీ రేమీ విచారపడవద్దు. అవి భగవంతుని చేతులలో ఉన్నవి. పరమదయాళువైన ఆ భగవానునికి ఏది ప్రీతికరమో అట్లాగే జరిగితీరుతుంది."

తన ఆరోగ్యాన్నిగురించి పరామర్శింప వచ్చినవారిని గాంధీజీ ఈ మాటలతో ఊరడింపజేసినాడు.

కొంతకుకొంత విశ్రాంతి తీసుకొన్న పిమ్మట ఈ ఉదయం మహాత్మునిలో ఆరోగ్యసూచకమైన కళాకాంతులు స్పష్టంగానే కనిపించినవి. కాని రక్తపుపోటు ఒక నిలకడ లేక అస్తవ్యస్తంగానే ఉంటూవున్నది. శనివారంనాడు అది హెచ్చుస్థాయిలో ఉండినది. నేడు అది మళ్లీ తగ్గుస్థాయిలోనికి దిగిపోయింది. ఈ విధంగా అతి ఎక్కువా, అతి తక్కువా రక్తపుపోటులుగల రోగికి చికిత్సచేయడం ఒక క్లిష్టసమస్య. పైగా, గాంధీజీ మందులు పుచ్చుకోవడానికికూడా నిరాకరిస్తూ వచ్చినారు. హెచ్చుస్థాయిలో

2 వేజీ చూడుడు

ఆగాఖాన్‌మందిరాన్ని యజమానికి ఇవ్వడానికి ప్రభుత్వ ఏర్పాట్లు

మహాదేవ్, కస్తూరిబాదహనస్థలాలలో గాంధిజీ వేపమొక్కలు నాటాడు

పూనా, మే 8:

ఆగాఖాను భవనాన్ని దాని యజమానుడి పరం చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. తాము స్వాధీన పరుచుకొనకపూర్వం ఏ పరిస్థితిలో వుందో అదే పరిస్థితిలో దానిని అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆవరణం చుట్టూను, ద్వారాలవద్దనూ వున్న సాయుధరక్షక భటులను పంపించివేశారు. కొంతమంది వార్డర్లు జైల్ అధికారిమాత్రం ఇప్పుడు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. భవనంచుట్టూవున్న ముండ్లతీగెను తీసివేస్తున్నారు. ఈమందిరాన్ని చూడడానికిఈరోజు చాలామందివచ్చారు. సరోజినీదేవి ఈరోజు భవన ఆవరణంలోకి వెళ్లి శ్రీమతి కస్తూరిబా గాంధికి అంత్యక్రియలు జరిగినచోట పూవులను చల్లింది. మహాదేవ్ దేశాయి, శ్రీమతి కస్తూరిబా గాంధి వీరి ఇద్దరికి దహనక్రియలు జరిగిన తావులచుట్టూ గోడలుమాదిరిగా కనిపించేటట్లు రాళ్లు పేర్చబడినవి. మహాత్ముడు ఈ స్థలానికి సమీపంలో వేపమొక్కలు నాటాడు.

బెంగాల్ ఎడ్యుకేషను బిల్లుకు అసమ్మతి

కలకత్తా, మే 7:

బెంగాలు సెకెండరీ ఎడ్యుకేషను బిల్లు ప్రతిపాదనమునకు అసమ్మతి తెలుపుటకుగాను హరితాళము గాలిచేపవలెనని హిందూ మహాసభవారు కోరియుండిరి. ఈ కోర్కె ననుసరించి నేడు నగరమునందలి హిందూ దుకాణములలో చాలభాగము మూసివేయబడెను. (అ. ప్రె)

కోహిమాలో సగానికి పైగా మిత్రసేనల వశమైనది

శత్రుసేనలతీవ్రప్రతిఘటన

కోహిమారంగం, మే 5: నిన్న ప్రాతఃకాలం ప్రారంభమయిన కోహిమాయుద్ధం ఈరోజంతా జరిగిందనీ, మిత్రసేనల ఫిరంగిదళాలు, టాకులు ఈ యుద్ధంలో ప్రముఖపాత్రను నిర్వహించినవనీ ఆసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి డి. ఆర్. మంకేకర్ వ్రాస్తున్నాడు.

కోహిమ వద్ద వున్న శత్రుస్థానాలపైకి మిత్రసేనలు మూడు దిశలుగా ముట్టడి సాగిస్తున్నవనీ, ఈముట్టడి సాగినకొద్దీ ఇక్కడి యుద్ధతీవ్రత ఎక్కువవుతున్నదనీ, జపాను సేనలు తెగించి ఘోర ప్రతిఘటనను సాగిస్తున్నవనీకూడా మంకేకర్ వ్రాస్తున్నాడు. ఇతడు తెలియజేస్తున్న మరికొన్ని విషయాలు ఇవి: "కోహిమా గ్రామ సమీపంలో శత్రుసేనలు ఈ రోజు ఎదురుదాడి జరిపి, ఒక చిన్నముట్టడి ప్రదేశంనుంచి మిత్రసేనలను తరిమివేయగలిగారు. కాని, మిత్రసేనలు 24 గంటలైనా తిరగకముందే, ఆ ప్రదేశాన్ని తిరిగి ఆక్రమించుకోగలిగినవి.

బిల్లా కమిషనరు బంగాళాప్రాంతంలో శత్రుసేనలు కలిగించిన మార్గాపరోధాన్ని మిత్రసేనల టాంకులు తొలగించివేసినవి. పొద్దువాట వాలిన తర్వాత, జపాను విమానాలువచ్చి, మిత్రసేనలస్థానాలపై ఒక్కుమ్మడిగా దాడులు జరిపినవి. విమాన విధ్వంసక ఫిరంగులను పేల్చి, వాటిని తరిమివేయవలసివచ్చింది.

కోహిమా ప్రాంతంలో జరుగుతున్న యుద్ధగమనాన్ని అవగాహన చేసుకోడానికి ఈ ఒక్క విషయాన్ని తెలుసుకుంటే చాలు: నిన్న యుద్ధం ప్రారంభమైనప్పుడు, కోహిమా ప్రాంతంలో నాల్గింట మూడువంతులు జపానువారి అధీనంలో వున్నది; ఇప్పుడు సగానికిపైగా మిత్రసేనల అధీనంలో వున్నది "కక్కిపికిటా" అనే శత్రు రక్షణ స్థానంలోకి మిత్రసేనలు చొచ్చుకుపోయినవి. ఇక్కడ శత్రుసేనలను తరిమివేయడానికి భయంకరమైన యుద్ధం జరుగుతున్నది. జిల్లాకమిషనర్ బంగాళా ప్రాంతంలో ఇంచుమించు శత్రుశేషం లేదనే చెప్పవచ్చు. నేను కూచున్న చోటునుంచి చూస్తే, కోహిమా ప్రాంతమంతా అగ్నిపర్వతాల మయంగా కనిపిస్తున్నది. కొల్పల ఫలితంగా ప్రతికొండ మీదినుంచి తెల్లని, నల్లని పొగలు పైకి వస్తున్నవి."

ఇంఫాల్, కోహిమా యుద్ధగమనాన్ని గురించి ఆగ్నేయ ఆసియా కార్యాలయ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది.

"కోహిమా ఉత్తర, దక్షిణదిశలను మిత్రసేనలు ఇటీవల ఆక్రమించిన స్థానాలను బలపరుచుకుంటున్నవి. మే 6 వ తేదీన జపానువారు ఈ ప్రాంతాలమధ్య కోహిమా బాహ్యరక్షణ వలయంపై అనేక తీవ్రమైనదాడులు జరిపారు. కాని ఫలించలేదు. అక్కడక్కడ మిగిలివున్న శత్రుసైనికుల సంహారకార్యక్రమం సాగిపోతున్నది. ఇంఫాల్ మైదాన యుద్ధంలో ఎన్నదగిన సంఘటన లేమీలేవు.

'నేను 120 ఏండ్లు జీవిస్తాను'

గాంధిజీ ఆగస్టుప్రకటన స్మరణకు వచ్చింది

మహాత్ముని విడుదల: లండన్ భారతీయులఆనందం

(ప్రత్యేకవిలేఖరి)

లండను, మే 7:

గాంధీజీ విడుదల ఇక్కడి భారతీయులకు పరమానందం కలిగించింది. ఆందోళనకు సైతం అది కారణమైంది.

ఆయన ఆరోగ్యం విషయమై ఇక్కడి భారతీయులు ఆరుద్దాగా వుంటున్నారు. ఐతే, విషమస్థితిని దాటి, తిరిగి ఆరోగ్యం కోలుకోగలశక్తి ఆయనకు వున్నదని వారు విశ్వసిస్తున్నారు. 1942 ఆగస్టు 8 వ తేదీన 'నేను 120 ఏండ్లు జీవిస్తాను' అని గాంధీజీ ప్రకటించిన సంకల్పంమాట ఈ సందర్భంలో వారికి జ్ఞప్తికి వచ్చింది 'ఈవినింగ్ స్టాండర్డ్'లో మహాత్ముని ఆరోగ్యాన్ని గూర్చి ఒక పెద్ద బులెటిన్ ప్రకటించారు.

గాంధీజీ ఆరోగ్యం విషయమై విశేషాసక్తి ఇంకా ఇంకా తెలియవలెనని, 'స్వరాజ్యసంస్థ', 'ఇండియా లీగ్' కేంద్రములు చాల తహతహ పడుతున్నవి.

'ఇతరనాయకులసైతంవదలాలి'

గాంధిజీ విడుదలపై 'రేనాల్డ్స్ న్యూస్' పత్రిక వ్యాఖ్యానము

లండను, మే 7:

గాంధీజీ విడుదల, యుద్ధప్రయత్నానికి భారతీయుల సహకారాన్ని సమకూర్చడంలో ప్రథమచర్య కావలెనని 'రేనాల్డ్స్ న్యూస్' ప్రభుత్వాన్ని ఈవిధంగా హెచ్చరిస్తున్నది.

"ఇది మనయుద్ధంమాత్రమే కాదు. భారతీయుల యుద్ధంకూడాను. ఐనప్పటికీ ఆకస్మికంగా భారతీయులలో ప్రధానులైనవారు యుద్ధయత్నం పట్టించుకోకుండా వుండిపోయినారు. వీరి నాయకత్వాన్నే ప్రజాసామాన్యం అంగీకరిస్తుంది. వీరి వైఖరి సహేతుకమైనదా కాదా అన్నసంగతి 100 ఏండ్లు స్వేచ్ఛ నుభవించిన మేలాలు విచారించవలసినవిషయం కాదు. ఓరిమి, ఔదార్యం, విశాలహృదయం, ఇవే భారతసమస్యకు పరిష్కార మార్గాలు. ఇంకా కాంగ్రెసు నాయకులను కూడా ప్రభుత్వం విడిచిపెట్టవలెను. విభేదాలు మాని సమాధానపడమని హిందు-ముస్లిం ప్రతినిధులను ప్రోత్సహించవలెను. చిరస్మరణీయచరిత్రం క్రమ్ప్ ప్రతిపాదనల సమయంలో ఆరంభమైన చర్చలు తిరిగి కొనసాగవలెను."

బియ్యం 'దొంగిలింత'కు ఘోరహత్య

16 ఏండ్ల బాలిక దుర్మరణం

చిటగాంగ్, మే 7:

చిటగాంగు సమీపంలో చంబాల్ గ్రామంలో నియ్యం కొంచెం దొంగిలించుకపోయిందని నిందమోపి, కాళీతార అనే 16 ఏండ్ల ఈడుగల ఒక బెస్తపిల్లను పట్టి, స్తంభానికి కట్టి, మంటపెట్టి చంపివేసిన ఒక ఘోర ఉదంతం నేడొకకేసు తీర్పుసందర్భంలో చిట్టగాంగు జిల్లాజడ్జి కోర్టులో వెల్లడయినది.

ముద్దాయిలుఅయిదుగురు నేరస్థులని స్పెషల్ జూరీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ముద్దాయిలకు సెషన్స్ జడ్జి యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధించెను.

నైతికంగా, రాజకీయంగానూ గాంధీవిడుదల సక్రమమైంది

ప్రపంచపత్రికల ప్రశంసా వ్యాఖ్యలు

ఆంగ్ల-భారత సామరస్యానికి మార్గం

కలకత్తా, మే 6:

అమృతబజారు పత్రిక ఇలా వ్రాస్తున్నది:— వేవెల్ ప్రభువు రాజకీయ విచక్షణత, నేర్పు, భావన ప్రదర్శించారు. గాంధిజీ విడుదల రాజకీయ సమస్యా పరిష్కారమునకు నాంది గాలించబడిన— అలాగే ఎంచబడునని నమ్ముతున్నాము— రాజప్రతినిధి ఇంకా కొంత చేయవలసి ఉంది. ఇదేవిధంగా నెహ్రూ, ఆజాద్ తదితర కాంగ్రెసు కార్యసభ్యులనుగూడా విడుదల చేయవలసిఉంది. ఎందువల్లనంటే, వారి సలహా, సహాయము లేకుండా గాంధిజీ రాయబారమును నడుపజాలడు. ప్రతిష్టంభన అనేకరోజులుగా దేశానికంతకూ గుండెలమీదెక్కి తొక్కుతున్నట్లున్నది. క్షణం ఆలస్యంకాకుండా దీన్ని తొలగించవలసిఉంది. ఈలోపుగా గాంధీజీ సంపూర్ణారోగ్యవంతుడగుటకు దేశము భగవంతుని ప్రార్థించవలెను.

మార్నింగ్ న్యూసు

కలకత్తా, మే 7:

గాంధీజీ విడుదల సరోజినీదేవి విడుదల వంటిదికాదనుకుంటున్నాము. అలాంటిదైతే మహాత్ముడు ఒప్పుకోడు. గాంధిజీ నూరేళ్లవరకు జీవిస్తానని ఆశిస్తున్నాము. అంతకాలము ఆయన మనిషా మనకపోయినా 42 ఆగస్టు విప్లవమును గురించి తన అభిప్రాయమును దేశీయులకూ తనపై నిందవేసినవారికీ తెలియ జేయుటకన్నా ఆయన జీవించియుంటాడని మేము ఆశిస్తున్నాము. ఆయనవిడుదలను అటు ప్రభుత్వమునుగాని, ఇటు గాంధీజీనిగాని మేము అభినందించము. ఐతే - ఈ నిర్ణయమునకు కారణమైనవారి విచక్షణతా వివేకములను మెచ్చుకుంటున్నాము. ఈనూతనదృక్పథం ఇంతకంటె పరిణతినిపొంది అందరికీ తృప్తికరమైనదిగా పరిణమించగలదని ఆశిస్తున్నాము' అని ఈపత్రిక వ్రాయుచున్నది

స్టేట్స్‌మన్

కలకత్తా, మే 6:

గాంధిజీ విడుదల లక్షలాది భారత ప్రజలకు సంతృప్తి నిర్వచనమేగాక, ఈ పరిస్థితులలో అయనను విడుదలచేయుట మనేది రాజకీయంగాను, నైతికంగాను సక్రమమైనది. ప్రభుత్వ ప్రకటన ఆయన విడుదల అనారోగ్య కారణమువల్ల నేనని విస్పష్టము చేయుచున్నది. ఇంతకంటె తక్కువ ప్రముఖులయిన వారిని అనారోగ్యసూత్రము ననుసరించి విడుదల చేసియుండిరి. ఈయన విషయముకూడ అటులు జరుపబడినది. అయితే, ఈయన విడుదల రాజకీయంగా ముందుముందు సుగుణప్రదము కాగలదని అనుకుంటున్నాము. గాంధిజీ రాజకీయ ప్రతిభ గొప్పతరగతికి చెందినది. కాబట్టి ఆయన 1942 ఆగస్టులో కాంగ్రెసువారు నిర్ణయించిన సత్యాగ్రహవిధానము తప్పని ఒప్పుకోక పోయినప్పటికీ, పొరపాటైనా ఒప్పుకోవచ్చు. రాజప్రతినిధిఆయిన లార్డు వేవెల్ ప్రభువుమీద్రలే తానుచేసిన తప్పులను ఒప్పుకొనుటకు తగిన విశాల హృదయుడనని అనేకపర్యాయములు ప్రదర్శించ గలిగినాడు-అని స్టేట్స్‌మను పత్రిక వ్రాయుచున్నది.

'స్టార్ ఆఫ్ ఇండియా'

"అటు విదేశాల్లోనూ, ఇటు ఇండియాలోనూ గొప్ప ప్రాముఖ్యంగల ప్రజాభిప్రాయము అపజయమందినతరి, ప్రకృతి విజయమును సాధించినది" అని స్టార్ ఆఫ్ ఇండియా పత్రిక వ్రాయుచున్నది. "గౌరవంగా బయట పడేటట్టు కాంగ్రెసుకూ, ప్రభుత్వానికి కూడా మంచి సమయంలో ఈ సంఘటన జరిగింది. రెండు సంవత్సరాల స్తబ్ధత, బ్రిటిషుప్రభుత్వం అనుచరుల సైతం ప్రభుత్వ ఉద్దేశ్యాలగురించి నిరాశ నొందునట్లు చేసినది. బేషరతుగా గాంధీజీ విడుదల ఇతర భారత నాయకులకూ, గాంధీజీకి సంప్రతింపులకవకాశమిచ్చినను, దీనికి రాజకీయప్రాధాన్యత ఏమిన్నీ లేదు వైద్యకారణముల ననుసరించియే ప్రభుత్వ మీనిర్ణయం గావించింది. కాంగ్రెస్ కార్యవర్గం ఇంకా కారాగృహాలలోనేవుంది. జెయిల్లోవున్నా, బయటవున్నా ఎలాంటి భేదమూ ముస్లింలకు లేకున్నా వారు గాంధీజీ విముక్తికి సంతసించు చున్నారు. త్వరలో ఆరోగ్యాన్ని పొందగలందులకు కోరుచుచున్నారు. ఆరోగ్యాన్ని కోలుకొన్నపిదప రెండుసంవత్సరముల సమాలోచన ఫలితంగా ముస్లింలయెడ వారిదృక్పథం మార్పు చెందిందని కన్పించితే సంతోషానికి నిజమైన కారణంవుంటుంది."

హిందుస్తాన్ స్టాండర్డు

కలకత్తా హిందుస్తాను స్టాండర్డు పత్రిక ఇలా వ్రాస్తున్నది. "21 మాసముల నిర్బంధం తరువాత గాంధిజీ విడుదల సహజంగా దేశమంతటా ఆనందకరముగ నుండగలదు. కేవలం అనారోగ్యకారణాలవల్లనే గాంధీజీని విడుదలచేసినామనే ప్రకటన, ప్రభుత్వ దృక్పథం మారిందనిగాని, కాంగ్రెసువారియెడ తమ విధాన విఫలితములను గురించెననిగాని యాశింప వీలులేకుండా చేసినది. గాంధీజీని తిరిగి శీఘ్రముగా ఆరోగ్యవంతుని చేయవలసిందిగా పరమేశ్వరుని ప్రార్థిస్తూ నాము. ఈ విడుదల రాజకీయ పరిష్కారమునకు దారిదీయునట్లుగ పరిస్థితులు పరిణమించునని యాశింపనగును."

(2-వ పేజీ చూడుడు)

బుథిడాంగ్‌నుంచి మిత్రసేనలనిష్క్రమణ

'శత్రుఒత్తిడి కారణంకాదు'

కాండీ, మే 7: ఆరఖాన్ రంగంలో మిత్రసేనలు తమ స్థానాలను పునః ఏర్పాటు చేసుకున్నవనీ, ఈ ఏర్పాటులో బుథిడాంగ్ నుంచి ఖాళీ చేయడం కూడా జరిగిందనీ, శత్రుసేనల రాకకారణంగా బుథిడాంగ్‌ను ఖాళీచేయడం సంభవించలేదనీ ఆగ్నేయ ఆసియా కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

ఆగ్నేయ ఆసియా కార్యాలయ ప్రకటన ఇలా కూడా తెలియజేస్తున్నది:— "మోగాంగ్ లోయలో మైనాసేనలు ఇంకంగ్‌టాంగ్‌ను దాటి కామెయింగ్‌కు 17 మైళ్లదూరంలోకి పురోగమించినవి. లోయకు తూర్పుదిశన కూడా మైనాసేనలు దక్షిణంగా పురోగమిస్తూనే వున్నవి. మోగాంగ్‌నదికి పశ్చిమంగా వున్న హ్వాలూన్‌నదికి దక్షిణదిశన శత్రుసేనలతో మిత్రసేనలు తలపడుతున్నవి.

ఆరకాన్ రంగంలో ఇటీవల మిత్రసేనలకు చేకూరిన విజయాలకారణంగా శత్రుసేనలు తీవ్రంగానే విజృంభించినవని చెప్పవచ్చు. ఆతి పట్టుదలతో జపాను సేనలు జరిపిన అనేక ఎదురుదాడులను మిత్రసేనలు తరిమివేయగలిగినవి. మయూ పర్వతశ్రేణి సమీపంలో శత్రుదాడులు విఫలం కావడమేగాక జపానువారికి విశేషంగా నష్టాలు సైతం సంభవించినవి. కలాపంజిన్ లోయలో జరిగిన దాడిలో మైనాం జపాన్‌వారికే తీవ్రమైన నష్టాలు కలిగినవని ఇక్కడివున్నదళాధిపతి సంరక్షించుకో వాలనే ఉద్దేశంతో మిత్రసేనలు తమస్థానాలను పునః ఏర్పాటు చేసుకొన్నవి. ఇందువల్ల బుథిడాంగ్ నుంచి ఉపసంహార కార్యక్రమం సాగించవలసివచ్చింది. దీనికి శత్రు ప్రమేయం కారణం కాదు. ఎసుక కొలడాన్ లోయలో పంజాబీలు, పశ్చిమాఫ్రికను సైనికులు 250 మంది జపాన్ వారిని హతమార్చారు. మిత్రసైనికులు 12 మంది మరణించినారు, 23 మంది గాయపడినారు. జపానువారికి 150 మంది సైనికులు హతులైనారు. (అ ప్రె)

జపాన్ సేనల విజృంభణ

మణిపూర్ రంగంలో

కాండీ, మే 8:

మణిపూర్ కొండప్రాంతంలోని వివిధ స్థానాలపై జపాను సేనలు పెద్ద ముట్టడి సాగిస్తున్నవని మౌంట్ బాటన్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. ఇటీవల కోల్పోయిన అగ్రభాగాన్ని తిరిగి స్వాధీనపరుచుకోడానికి శత్రుసేనలు తీవ్రమైన ఎదురుదాడులు జరుపుతున్నవి. జపానువారికి ఉపశమనమైన నష్టాలు సంభవిస్తున్నవి.

ఇంఫాల్ మైదానం నుంచి మిత్రసేనలు కోహిమా రహదారి మీద ఇంఫాల్‌కు ఉత్తరంగా శత్రుస్థానాలలోకి చొచ్చుకుపోగలిగినవి. బుథిడాంగ్ వద్ద 350 మంది జపానుసైనికులు హతులైనారు. (అ ప్రె)

క్రొత్తసరుకంతా చేరినది.

అన్ని సమయములకు పనికివచ్చు క్రొత్త ఫ్యాషన్ చీరలు చాల రకాలున్నూ, పెండ్లిసుద్దులున్నూ, మంచి నాణ్యమైన సిల్కులున్నూ కలవు.

పురుషులకు సూటింగులు, పట్టింగులు వగైరా. వేసంగి దుస్తులు గూడ అందుకిపనికివచ్చునవి కలవు.

వచ్చి చూడుడు.

వైట్ షాప్ WHITE SHOP

మీరు యెరిగిన షాపు.

త్వరగావచ్చి మీకు నచ్చినవి తీసికొనుడు.

కేవల్ రామ్స్ KEWALRAMS

9-13, రత్నాబజార్, మద్రాసు.

వేలము అమ్మకము

మచిలీపట్నం మ్యునిసిపాలిటీ

బాయిలర్ ట్యూబులు, గేజీలు,

గ్లాసులు మొదలైన బాయిలర్ విడి భాగాలు వాటర్ వర్క్సు ఆవరణలో 15-5-44 ఉ॥ 9 గం॥లకు వేలములో అమ్మబడును. పాట షాపువలచుకున్నవారు పాట కాలమున రు 500/-లు మొదట డిపాజిటు కట్టవలెను.

(సం.) మహమ్మద్ అన్వర్ హుసేన్,
కమీషనరు.

నోటీసులు

తెనాలి మ్యునిసిపాలిటీ.

తెనాలి మ్యునిసిపల్ ఆయుర్వేద

డిస్పెన్సరీకి కావలసిన మూలికలు వగైరాలకు సీల్డు టెండర్లు 20-5-44 తేదీన సాయంకాలము 4 గం॥లవరకు తెనాలి మ్యునిసిపల్ కమీషనరు గారికి దాఖలు చేసుకొనవలసినది. టెండరుమరతులు మూలికలజాబితా కోరిన వారికి పంపబడును.

మ్యునిసిపల్ ఆఫీస్, తెనాలి. 3-5-44 } హెచ్. ఎ. ఖాన్, కమీషనరు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో
S. C. 394/43

వాది:—దేవతి మల్లయ్య.

ప్రతివాదులు:—జె. రాజారావు కుమార్లు 1 పాండురంగరావు 2 భక్తపాండురంగరావు 3 వెంకోబరావు 4 కృష్ణారావు. 1 మొదలు 4 మైనర్లు సంరక్షణకర్త తల్లి హీరాబాయి, గుంటకల్ R. S.

పైనమోదు ప్రతివాదులకునూ

వారి సంరక్షణకర్తకు యిందువల్ల తెలుపడం యేమనగా, పైనమోదు మైనరు ప్రతివాదులతండ్రి బకజక్కా కోట్లింగయ్యకు వ్రాసియిచ్చిన ప్రోనోటును వాది ఆర్డరు పొంది దానిమొత్తం రు 188-12-0 లు ప్రతివాదుల కుటుంబాస్తిపల్ల రాగోరి దావా యున్నూ మైనరు 1 to 4 ప్రతివాదులకు తల్లియగు హీరాబాయిని సంరక్షణకర్తగా నియమించమని I. A. 318/44 రున అర్జీన్ని పైకోర్టులో దాఖలు చేసినందున వాటిగా మీ ఆక్షేపణ వినుటకు 21-6-44 తేదీకి వాయిదా వేయబడినది. ఆ దినం ఉదయం 10 గంటలకు పైకోర్టుయెదుట మీరు హాజరై మీ ఆక్షేపణ తెలుపనియెడల మీపరోక్షమందు తీర్మానించబడును.

మార్కాపురం 5-5-44 | ఎం. నీలకంఠయ్యరు, బి.ఏ. బి.ఎల్, వాది ప్లీడరు.

ప్రకటన

తిరుప్పనందాళ్ శ్రీ కాశీమఠం
CHARITABLE ENDOWMENTS

గ్రామాదుల యిజారావిషయమై నోటీసు

చిత్తూరుజిల్లాలో యీ క్రింద వివరించిన గ్రామాదులను 5 (అయిదు) సంవత్సరములకు యిజారాకు యివ్వబడును. ఒక సంవత్సరపు యిజారా రొఖమును కాలత్రయ ధాన్యక్రయ మొత్తమును చేర్చి రొఖముగా యిజారా ఆరంభములోనే డిపాజిట్టుగా కట్టవలయును. అట్లు యిజారా కోరువారు యిజారా మొత్తమును కనపరచి లిఖితమూలమైన దరఖాస్తులను యీ క్రింది విలాసమునకు 1944 సంవత్సరము మే నెల 15 తేది లోపల చేరునట్లు రిజిస్టరు పోస్టు ద్వారా పంపుకోవలసినది. గ్రామాదులకు సంబంధించిన వివరములు, తిరుపతి 411నెం. కర్నూలుపిఠిలో యుండు మా యేజంటు కె. పరదాచార్యులవద్ద తెలుసుకోవచ్చును.

కాళహస్తి తాలూకా:—1 మహాంకాళి దేవి పుత్తూరు, 2. చెల్లూరు.

పళ్లిపట్టుతాలూకా:—1 కొల్లాంసుంట, 2, చిల్లమాకులపల్లె.

నారాయణవనం తాలూకా:—1. పాదిరి, చింతలనత్తం ఖుర్రిగ (మజరా) సహా, 2. గంగమాంబాపురం, 3. చెవరంబాకం.

(By order)
S. NAGARATNAM PILLAI,
Manager.
Charitable Endowments,
Kasi Mutt,
Tirupanandal (Tanjore Dt.)
24—4—1944

పాలసుగంధితైలం

సవామేహము, మేహబొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం

20 తు॥ డబ్బి రు. 1-12-0 వి పి. రు. 0-9-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి:—7, పీకుమొదలియార్ స్ట్రీట్, పెల్టా టాకీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ ప్రథమ
1944 సం॥ మే 9 మంగళవారం
మం॥ ప్ర ప 1-40 అమృత తె 6-34
వర్జ్యం ప 10-7 మొ 11-45.
బ॥ ద్వితీయ మే 10 బుధవారం
బు॥ ద్వి ప 1-21 జ్యేష్ఠ తె 6-35 వర్జ్యం
ప 12-11 మొ 1-47 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ ప్రథమ
మంగళవారము

విడుదలతరువాత—

మహాత్ముని శరీరస్థితి ఇంకను నీరసముగనే యున్నను, వారి ఆరోగ్యము క్రమక్రమముగా కోలుకొనుచున్న సూచనలు గన్పించుచుండుట ముదావహము. ఈ శరీరాన్వస్థతను సాధ్యమైనంతవరలోనే వదలించుకొని, సంపూర్ణారోగ్యమును పొందుటకు గాంధీజీ దృఢసంకల్పుడై యున్నాడు. మహాత్ముల సంకల్పములు రిత్తబోవునవి గావు. దానికితోడు, కోట్లకొలది భారతప్రజానీకమే గాక, సభ్యప్రపంచ మంతయు గూడ, ఆయన ఆరోగ్యము నర్థించుచున్నవి. సజ్జనప్రార్థన లెన్నడును వ్యర్థము గావు. వీనిఫలితముగ మహాత్ముడు అచిరకాలములోనే పరిపూర్ణారోగ్యవంతుడగునని నమ్ముచున్నాము.

గాంధిమహాత్ముని, కేవలము అనారోగ్యకారణముచేత మాత్రమే వదలితిమని ప్రభుత్వము దెలుపుచున్నను, ఆ నిర్ణయమునకు ఇతరకారణముల నూహించువారు గూడ లేకపోలేదు. మహాత్ముడు కారాగారమున ప్రమాదమునకు లోనైనచో గల్గు అప్రతిష్ఠను భరింపజాలక బ్రిటిషు ప్రభుత్వ మాతనిని వదలివేయుటకు నిశ్చయించుకొనెనని కొందరి యుద్దేశము. జిన్నాగారి చర్యలచే విసుగుచెందిన అధికారవర్గము, ఆతనికి ప్రతియెత్తుగ మహాత్ముని విడిచిపెట్టెనని మరికొందరియూహ. ఇండియా బర్మా సరిహద్దుల యుద్ధపరిస్థితులును ఐరోపాపై దండయాత్ర సన్నాహములును, గూడ ఈవిడుదలకు కారణమని ఇంకను మరికొందరి తలంపు, లేనిచో గత వత్సరము ఉపవాసదీక్ష కాలమున మహాత్ముని స్థితి ఎంతయో ప్రమాదముగ నున్నను చలింపని బ్రిటిషు అధికారవర్గపు హృదయము, నేడీతీరున మారుటయేమని వారి సందియము. నాటికిని నేటికిని లిన్‌లిత్గో ప్రభువు రాజప్రతినిధి పదవినుండి తొలగి వేవెలు ప్రభు వీ పదవికి వచ్చుట తప్ప అధికారవర్గమునం దితర మార్పులు లేవు. అయినను స్థలితము మంచిదైనపుడు, ఈ కారణములగురించిన చర్చ అనవసరము. కాని, ఇంగ్లాండు, అమెరికా దేశములందును, ఈ దేశమునను గూడ ప్రముఖులగువారందరు సూచించినట్లు, భారతరాజ్యాంగ ప్రతిష్టంభనను పరిష్కరించుటకు ప్రయత్నించినచో దప్ప, ఈ యవకాశమును సద్వినియోగమొనర్చుకొనినటుల గాదు. గాంధిజీ కాంగ్రెసునకు ప్రధాన నాయకుడు. ఆతని ఏ కారణముచేత గాని - విడుదల చేసినపుడు, దానివలన భారతదేశరక్షణకు ఏ విధమగు ప్రమాదమును లేదని అధికారవర్గము గూడ, అంగీకరించిన దన్నమాట. అట్టిచో, మిగిలినవారిని గూడ వదలుటకు ప్రభుత్వము సంకెట్టి ఆటంకము నుండరాదు. మహాత్ముని బేషరతుగా విడుదలచేసిన సిమ్మట, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను, ఇతర రాజకీయ నాయకులను ఇంకను నిర్బంధము నందుంచుటయం దర్థము లేదు.

మహాత్ముని జాబును చూచుకొనకయే గవర్నరుజనరలు మహాత్ముని కాంగ్రెసు కార్యసంఘమును ఆగస్టు 9 వ తేదీన ఆకస్మికముగ అరెస్టుచేయుట 'బ్రహ్మాండమగు పొరబాటు' అని మే మొదటినుండియు దెలుపుచునే యుంటిమి. నాడా నిర్బంధములు జరుగనియెడల గత రెండువత్సరములలో భారతదేశ చరిత్ర మరియొక విధముగ నుండెడిది. కారాగారమునుండి మహాత్ముడు గవర్నరు జెనరలునకు వ్రాసినజాబుల పరికించినవా రెవరును ఈ విషయమును కాదనజాలరు. అయినను గత జలసేతుబంధనమును గురించి ఇపుడు విచారించి ప్రయోజనము లేదు. నాటి ప్రభుత్వచర్య చే ఆంగ్ల - భారతదేశముల మధ్య నేర్పడిన అగాధమగు చీలికను తొలగించుటకు ఉభయపక్షములును ప్రయత్నింపవలసియున్నది. మహాత్ముడు తనఆరోగ్యముకొంచెము కోలుకొనగనే, కాంగ్రెసు వైఖరిని విశదీకరించి ప్రభుత్వపు అపోహల తొలగించుటకు మరల ప్రయత్నించునటకు సందియము లేదు. నిజముగ, మిత్రరాజ్యములకు, కాంగ్రెసుకంటెను, మహాత్మునికంటెను పరమమిత్రులీ దేశము: న లేరు. గత రెండు వత్సరములలో బ్రిటను కాంగ్రెసు సహకారమును సంపాదించినయెడల, హిందూ మహమ్మదీయవిభేదముల పెంపొందింపజేయువారి ప్రయత్నములు సాగియుండెడివిగావు. బర్మా నుండి జపానీయులు ఇండియాపై దండెత్తు మాట కలయంపైన నలపెట్టగల్గెడివారు గారు. ఆ పొరబాటును బ్రిటిషు ప్రభుత్వ మిపుడైన దెలిసికొని, రాజ్యాంగ ప్రతిష్టంభనను పరిష్కరించుటకు వెంటనే ప్రయత్నించవలెను. ఇది, భారతజాతి కెంత ముఖ్యమో, సంగ్రామమున సత్వర విజయము నర్థించు బ్రిటను అమెరికాలకు గూడ అంత అవసరము.

అరుపుకపులు

ఇండియా - అమెరికా సస్పయిబు

వాషింగటను, మే 7:

ఈ సంవత్సరం మొదటి 2 నెలలలో ఇండియాలోని అమెరికను మిలిటరీ దళములకు భారతదేశం 3 కోట్ల 50 లక్షల డాలర్లు విలువగల సరకులు సప్లయిచేసిందని అమెరికాప్రభుత్వం ప్రకటిస్తున్నది. ఇందులో సగం పెట్రోలు పదార్థాలు 1942 వ సంవత్సరమంతా కలిసి జరిగిన సప్లయిలతో సమానంగా ఈ 2 నెలలలో సప్లయిలు జరిగినవి. అంటే 1943 లో ఆర్థసంవత్సరం జరిగిన సప్లయిలతో సమానం.

ప్రారంభంనుంచీ యిప్పటివరకు ఇండియా దాదాపు 19 కోట్ల 25 లక్షల డాలర్ల విలువగల సరకును అమెరికాకు సప్లయి చేసింది. ఇదిగాక విమానాశ్రయ పైకరణార్థం నిర్మాణానికి ఇండియా అమెరికా మిలిటరీకి చాల సప్లయిలజేసింది.

శత్రువౌకలపై విధ్వంసకచర్యలు

లండన్, మే 8:

పైగృతి పసిఫిక్ రంగంలో పెలిలియస్ దీవికి తూర్పున ఒక జపానువౌకల కాన్వాయిదళంపై మిత్రరాజ్య విమానాలు దిబ్బకొట్టినవని, ఇవి న్యూగినీలో మాగోలు రేవులో ఒక శత్రువౌకపై భారీ బాంబుల విధ్వంసకచర్యలు జరుపగా, ఆ వౌక మునిగిపోయింది. న్యూగినీ కోస్తాలో అలెగ్జిహాఫెను సమీపంలో 10 మైళ్లలోకి ఆస్ట్రేలియా దళములు వచ్చినవని తెలుస్తున్నది.

సమగ్రమగు ప్రమాదమును లేదని అధికారవర్గము గూడ, అంగీకరించిన దన్నమాట. అట్టిచో, మిగిలినవారిని గూడ వదలుటకు ప్రభుత్వము సంకెట్టి ఆటంకము నుండరాదు. మహాత్ముని బేషరతుగా విడుదలచేసిన సిమ్మట, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను, ఇతర రాజకీయ నాయకులను ఇంకను నిర్బంధము నందుంచుటయం దర్థము లేదు.

మహాత్ముని జాబును చూచుకొనకయే గవర్నరుజనరలు మహాత్ముని కాంగ్రెసు కార్యసంఘమును ఆగస్టు 9 వ తేదీన ఆకస్మికముగ అరెస్టుచేయుట 'బ్రహ్మాండమగు పొరబాటు' అని మే మొదటినుండియు దెలుపుచునే యుంటిమి. నాడా నిర్బంధములు జరుగనియెడల గత రెండువత్సరములలో భారతదేశ చరిత్ర మరియొక విధముగ నుండెడిది. కారాగారమునుండి మహాత్ముడు గవర్నరు జెనరలునకు వ్రాసినజాబుల పరికించినవా రెవరును ఈ విషయమును కాదనజాలరు. అయినను గత జలసేతుబంధనమును గురించి ఇపుడు విచారించి ప్రయోజనము లేదు. నాటి ప్రభుత్వచర్య చే ఆంగ్ల - భారతదేశముల మధ్య నేర్పడిన అగాధమగు చీలికను తొలగించుటకు ఉభయపక్షములును ప్రయత్నింపవలసియున్నది. మహాత్ముడు తనఆరోగ్యముకొంచెము కోలుకొనగనే, కాంగ్రెసు వైఖరిని విశదీకరించి ప్రభుత్వపు అపోహల తొలగించుటకు మరల ప్రయత్నించునటకు సందియము లేదు. నిజముగ, మిత్రరాజ్యములకు, కాంగ్రెసుకంటెను, మహాత్మునికంటెను పరమమిత్రులీ దేశము: న లేరు. గత రెండు వత్సరములలో బ్రిటను కాంగ్రెసు సహకారమును సంపాదించినయెడల, హిందూ మహమ్మదీయవిభేదముల పెంపొందింపజేయువారి ప్రయత్నములు సాగియుండెడివిగావు. బర్మా నుండి జపానీయులు ఇండియాపై దండెత్తు మాట కలయంపైన నలపెట్టగల్గెడివారు గారు. ఆ పొరబాటును బ్రిటిషు ప్రభుత్వ మిపుడైన దెలిసికొని, రాజ్యాంగ ప్రతిష్టంభనను పరిష్కరించుటకు వెంటనే ప్రయత్నించవలెను. ఇది, భారతజాతి కెంత ముఖ్యమో, సంగ్రామమున సత్వర విజయము నర్థించు బ్రిటను అమెరికాలకు గూడ అంత అవసరము.

పోలీసు అధికారుల కొట్టిన నేరము

కాంగ్రెసు ప్రముఖుని విడుదల

న్యూఢిల్లీ, మే 6:

పోలీసు అధికారుల పైబడి కొట్టినందునను, కస్టడీ నుండి తప్పించుకొనిపోయినందునను చార్జిచేయబడిన ఢిల్లీ కాంగ్రెసు ప్రముఖుడగు సురేంద్రనాథ్ జవహరును, ఇంకా 5 గురిని నేడు ఢిల్లీ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు డిస్మిగారు విడుదల చేసిరి.

ప్రాసిక్యూషనువారి కథ ఈ క్రింది విధముగానున్నది. 1942 సం॥ సెప్టెంబరు 18 తేదీనపోలీసులు జవహరును 129 వ సి. ర. నిబంధన క్రింద అరెస్టుచేయ ప్రయత్నించినప్పుడు అతడు కేకవేసెను. అందుపై అతని నౌకర్లు 8, 9 మంది వచ్చి సి. ఐ. డి. పోలీసు అడిషనల్ సూపరింటెండెంటు, సబ్ ఇనస్పెక్టర్ల పైబడి గదలు మున్నగు ఆయుధములతో కొట్టిరి. తోసి, విడిచైన ఆయుధములతోను మోదనారంభించిరి.

ప్రతివారు తీక్రింది విధముగా చెప్పిరి: పోలీసు ఆఫీసర్లను జవహరు తెరుంగడు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు జెయిను రివాల్వరు తీసి జవహరు వక్షస్థలముపై గురిచేసెను. కాల్చవలసినదని అడిషనల్ సూపరింటెండెంటు కేకవేసెను. అందుపై జవహరు జయినుపై కలియబడి రివాల్వరును పట్టుకొని ఆకర్షించిన పడద్రోసెను. అంతట గోపాల్‌దాసు జవహరును కొట్టనారంభించెను. రివాల్వరుపై జవహరు పట్టును తొలగించుటకు జెయిను ఆతనిచేయి కరచెను. ఐనను జవహరు రివాల్వరును లాగుకొనగలిగెను. అటుపై గోపాల్దాసు తుపాకిని పేడి రాజీపడవలసినదని కోరెను. రివాల్వరును యిచ్చివేయ వలసినదనిగూడ ప్రార్థించెను. జవహరును యింటికి పోనిచ్చువాగ్దానముపై రివాల్వరు తిరిగి యిచ్చివేయబడెను.

మేజిస్ట్రేటు తీర్పు

ముద్దాయిలను విడుదలచేయుచు మేజిస్ట్రేటు యీక్రిందివిధముగాతీర్పుచెప్పెను: ప్రాసిక్యూషను సాక్షులు ఫరిదుద్దీన్, రతన్‌సింగు చెప్పిన దానిని నేను యెంతమాత్రము నమ్మజాలను. వారిని సాక్షులుగా చేర్చుట శోచనీయము. పోరాటము, కొట్టుకొనుట జరిగిన మాటమాత్రము వాస్తవము. ప్రతివారును చెప్పినవిధంగా జవహరును రక్షించుటకు పోరాటము జరిగెనా అను విషయమును మాత్రమిప్పుడు నిర్ణయింపవలసియున్నది. గాయములను బట్టిచూచిన యెడల రంపముతో ఒక్కదెబ్బకొట్టిరను వాదమును అంగీకరింపవీలు లేదు. జెయినుకును, జవహరుకును గాయములెట్లు తగిలెనో నిర్ణయింపజాలకున్నాను. ముద్దాయిలు దోషులనే విషయాన్ని సందేహించుటకు అవకాశముకలదు. కనుక వారిని విడుదల చేయుచున్నాను.

అ. ప్రె.

బొంబయి ప్రేలుడు

విచారణసంఘమువారు సాక్ష్యము పుచ్చుకొనుచున్నారు

బొంబాయి, మే 8:

డాక్ ప్రాంతమును చూనివచ్చిన పిదప బొంబాయి ప్రేలుళ్ల విషయమై విచారించుటకు నియమింపబడిన సంఘమువారు నేడు ఉదయము 10-30 కు కౌన్సిలులో రహస్యముగా సాక్ష్యము పైకొనుట ప్రారంభించిరి. ఏప్రిల్ 14 వతేదీన డాకులోనుండిన నావల ఆఫీసర్లు నావికులు నుండి మొదట సాక్ష్యము పైకొనబడుచున్నది. కమిషను ఎదుట సాక్ష్యమిచ్చుటకుగాను ఉద్యోగులను బొంబాయిలో నాపి యుంచియున్నారు. ఈ ఉద్యోగియు ల సాక్ష్యము సుపైకొనుట మాత్రమే గాక, కమిషనువారు సాధ్యమైనంతవరకు ఏ వరుసలో సంఘటనలు జరిగెనో ఆ వరుస ననుసరించి సాక్ష్యము పైకొనెదరు. కమిషను వారు ఎట్టి సాక్ష్యమును విసగోరెదరో తెలుపు ప్రకటనలు అప్పుడప్పుడు గావింపబడును. ఇట్టి ప్రకటన వెలువడినతరువాత సంఘటనను గూర్చి తెలిసినవారును సాక్ష్యము సంగ గోరువారును విచారణ సంఘ కార్యదర్శికి వ్రాయవచ్చును.

అస్సాంరాష్ట్ర వ్యవసాయ స్థితి

షిల్లాంగ్, మే 6:

అస్సాం రాష్ట్రానికి చెందిన వివిధమండలాలలో మార్చినెల వ్యవసాయ తరుణమని అస్సాంప్రభుత్వం ప్రకటిస్తున్నది. కరిబాగ్ మండలంలో మాత్రం అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతంగా కనిపించినదు. మణిపూర్‌లో మిరపతోటలు వేశారు. నాగకొండలలో ఝుంపైరు పదజల్లారు. వసంతఋతువర్షిపైరుకు నీట్లెట్ మండలంలో పొలాలను దున్నుట సిద్ధపరచుచున్నారు. అనేక ప్రాంతాలలో పశువులకు వ్యాధులు వ్యాపిస్తున్నవి. సిబ్సాగర్ జిల్లాలో గొర్లకు మేతలేదట.

గాంధిజి విడుదల

పత్రికాభిప్రాయాలు

1-వ పేజీ తరువాయి

చైనాపత్రికల వ్యాఖ్య

చుంగ్‌కింగ్, మే 7: చైనా పత్రిక 'సాటాంగ్‌పో' గాంధీజీ విడుదలగురించి ఇలా వ్రాస్తున్నది: దూరప్రాచ్యమునందలి మిత్రవ్యూహములో భారతదేశము అత్యంత ప్రధానమైన కేంద్రమైనది. ఆరోగ్యకారణములమీదనే అయినప్పటికినీ, ఈ క్లిష్ట సమయంలో గాంధిజీ విడుదలవల్ల గొప్ప ఫలితములు కలుగగలవు. భారత, బ్రిటిషు ప్రజలమధ్య సహకారాన్ని బలపర్చుటకిది తోడ్పడగలదు."

గాంధీజీ విడుదలవల్ల మళ్లీ ఇండియా-బ్రిటన్‌లమధ్య రాజీ సంభాషణలు ప్రారంభం కావచ్చునని, ఆశించుటకు గాంధీజీ విడుదల అవకాశమిచ్చినదని "హిందూస్థాన్ టైమ్స్" పత్రిక వ్రాసింది.

అమెరికా పత్రికలు

న్యూయార్క్, మే 7: న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక గాంధీజీవిడుదల విషయమై అంత వుత్సాహముగలేదు. "నిర్బంధితునిగ ఆయన ప్రతిపత్తిలో మార్పు అవసరములేకనే ఆయన ఆరోగ్యస్థితి అభివృద్ధిచెందుటకు కవసరమైన పరిసరమును ఏర్పాటుచేసి యుండవచ్చును.

"ప్రస్తుతానికి ప్రధానమైన దేమిటంటే, కాంగ్రెసువారలో గాంధీగారి మరణము, తద్వారా వారొకగొప్ప వీరుడు, మహాపురుషుడు అయినప్పటికంటే, నేడు స్వేచ్ఛా జీవిగా వుండి, బ్రిటిషు యుద్ధకార్యములకు ఆటే ఎక్కువ ప్రతిబంధకములను కల్గింపలేరు.

"గాంధీగారి విడుదలలో ఈక్రింది విషయములు ఇమిడియున్నవి. అక్షరాజ్యాలు గెలవనున్నవని రెండు సంవత్సరాల క్రితం గాంధీజీ వాదమును విన్నభీరులు నేడు లేరని ప్రభుత్వ నమ్మకము. నేడు భారతదేశంలో, ఆగ్నేయ ఆసియాపై జపాను ఆధిపత్యము ఉండవలెనని, కోరువా లెవ్వరూ లేరని గాంధీగారి విడుదల ఋజువు చేయుచున్నది."

బ్రిటిష్ బలానికి తార్కాణం

న్యూయార్కు, మే 6:-"బ్రిటిష్ బుద్ధిమాంద్యంపై విజ్ఞానవిజయం, అంతేగాదు. గాంధిమహాత్మునకునూ ఇది యఖండ విజయం" అని న్యూయార్కు టరట్టు టెలిగ్రామ్ పత్రిక గాంధీజీ విడుదలగురించి నేడు వ్రాసిన ప్రధానవ్యాసంలో పేర్కొన్నది. గాంధిజీ నిర్బంధం బ్రిటిషువారి బలహీనత కెట్టి సాదృశ్యమో, అట్లే గాంధీజీ విడుదల బ్రిటిషువారి బలానికి తార్కాణం అని ఈపత్రిక అభిప్రాయపడుచూ, ఈ సంఘటన అంతా వాస్తవికవిషయాలకు గాక కేవలం ప్రతిష్ఠకై జరిగిన పోరాటం అని స్పష్టీకరించింది. "ఈసమయంలో గాంధిజీ విడుదలచేయుటంవల్ల అంతిమవిజయంలో బ్రిటనకుకల గాఢనమ్మకం విదితమయినది" అని ఈపత్రిక తెల్పుతున్నది

బర్మాలోకి జపానీసేనలు ప్రవేశించడంలో గాంధిజీ భారతదేశంలోని జాతీయ శక్తుల సమీకరించి దురాక్రమణదారులకు స్వాగత మొసగనని గాంధిజీ బధించుటలో బ్రిటిష్ చర్యసమర్థనీయమే. బ్రిటిషు పాలనను జపాను బానిసత్వమునకు మార్చకొన ఇండియా సిద్ధమగ నున్నదనిన, బ్రిటనుపై అది తీవ్రమైన నిరసనకాగలదు. గాంధిజీ కొన్ని అల్పవిషయములు చెప్పియుండెను. కొన్ని ప్రమాదకరములను పకల చేసియుండెను. కాని ఆయన భారత స్వాతంత్ర్యమునకు పోరాడుచుండెనేగాని జపాను కిలుబొమ్మగా నుండుటకు పోరాడుటలేదు. అయినను నిర్బంధించుట తెలివిమాలినపని. న్యాయం విషయం అటుంచి జెయిలు నెలుపలికంటె జెయిలులో పలనే ఆయన ఒక మహత్తర శక్తి. పూర్వంకంటే ఇప్పుడాయన గొప్ప యోధుడుగ పైనాడు. బ్రిటను నుంచి స్వాతంత్ర్యమును పొందవలెనను భారత నిశ్చయము ఇనుమడించి ఇప్పుడు హెచ్చగనున్నది. నిర్బంధ స్వభావం కూడా కారణములే హేయంగా మారి వున్నది. ఆయన స్వగృహం ఒక పూరి గుడిసె, ఆయన కారాగారము ఆగాఖాన్ భవనము. ప్రపంచంలోని ఏ సౌఖ్యమునైనను అచట అడిగినంత మాత్రమునే ఆయన అనుభవింపగలడు. కాని ఆయన అటి వేమిన్నీ అడుగలేదు. భౌతికంగా బలహీనుడైనా మానసికంగా బలిష్ఠుడైన ఈ వామనుడు తమ చేతుల్లో దాటిపోవునేమోనని అధికారులు భయపడిరి. అనారోగ్యంగా వున్నందువల్లనే విడుదల జరిగినదని ప్రభుత్వం స్పష్టంచేసింది. ఆయన్ను చూచి మహనీయుడు ప్రభుత్వమున కిష్టం లేదు. అది తెలిసినపనే.

"జాతీయనాయకుని విడుదల, ఎంతో వాదావివాదంచేసి ఏమీ ఇవ్వని క్రిప్సు రాయబారంకంటే న్యాయమైనట్టి ఆంగ్ల-భారత రాజీపరిష్కారానికి దారితీయగలదని భావింపకుతూహలపడుచున్నాము."

(రాయిటర్)

గాంధీజీ అభయం

1-వ పేజీ తరువాయి

వున్న రక్తపుపోటును సంపూర్ణనిశ్రాంతివల్లా, ఆహారనియమాలవల్లా హద్దుల్లోకి తీసుకొనిరావచ్చును. కాని అవి తప్పనిసరిగా ఆయనకు దానిని హద్దులోకి తీసుకొనిరావడానికి ఆహారపుష్టి, జలవాయువును కలిగించే విటమినులూ లోగడి లాగా ఇప్పించవలసివుంటుంది. శీతతత్వాన్ని సరిదిద్దుకోవడానికి అవసరమైన రసాయనాలను సేవించడానికి కూడా గాంధీజీ సమ్మతించడం లేదు. శాస్త్రప్రకారంగా బట్టలుపట్టి, మర్దనచేస్తే చాలు-అందువల్లనే అన్ని విటమినులూ లభిస్తాయని ఆయన అంటారు. నిరశనవ్రతమస్వదు గాంధీజీని కనిపెట్టుకొనియుండిన మర్దనకళాప్రవీణుడు డా. దిన్షా మెహతాగారు ఈరోజున సుమారు రెండుగంటల పాటు బాదామితైలంతో గాంధీజీ ఒళ్లు పట్టిరి.

ఆగంతుకులతో తాను మాటలాడకుండగాని, చివరకు వారిమాటలు వినకుండగాని గాంధీజీకి చాలా అలసట కలిగిస్తున్నవి. అందువల్ల ఆగంతుకులసంఖ్యను తగ్గించడం తప్పనిసరిగా కనిపించింది. నేడు మొదలు ఆగంతుకులను ప్రతిరోజూ రెండేసిజట్లుగా లోపలికి వదలడానికి ఏర్పాట్లు చేసినారు. ఒకజట్టు మధ్యాహ్నం 2-3 గంటలమధ్యా, ఇంకొకజట్టు 5-6 గంటలమధ్యా గాంధీజీ దర్శనం చేసుకోవచ్చు. ఇందువల్ల గాంధీజీకి మధ్యలో రెండుగంటలసేపు విశ్రాంతి లభిస్తుంది కాబట్టి ఆట్టే అలసటకు అవకాశముండదు. తన్ను చూడవచ్చినవారితో యథేచ్ఛగా మాట్లాడడానికి గాంధీజీ కేమో పరమసమ్మతమే. కాని డాక్టర్లే ఒక్కొక్కసారి 5 నిమిషాలకంటె యెక్కువసేపు మాటలాడకూడదని ఆయనను నిర్బంధపెట్టినారు.

ఈ ఉదయమే ఇక్కడికి వచ్చిన సరోజినీనాయుడుగారు గాంధీజీతో చాలాసేపు కాలక్షేపంచేసిరి. తా నీమధ్య సంచారంచేసివచ్చిన ప్రాంతాలలోని దేశకాల పరిస్థితులను ఆమె గాంధిగారికి సవిమర్శంగా విన్నవించినట్లు తెలుస్తున్నది.

డాక్టరు ప్రకటన

గాంధీగారి దేహస్థితినిగురించి ఈ వేళ డాక్టరు సుశీలానాయరు వెలువరచిన ప్రకటన యిది :—

"గాంధీగారి దేహస్థితి యథాప్రకారంగానే ఉన్నది. మార్పేమీ లేదు. ఆయన నిన్న సాయంకాలం చాలా అలసిపోయినట్లు కనిపించినారుకాని రాత్రి చాలాసేపు మంచి విశ్రాంతి తీసుకున్నారు. రక్తపుపోటు నిలుకడలేకుండా ఉన్నది. ఒకసారి హెచ్చిపోతుంది, ఒకసారి తగ్గిపోతుంది. ఈ పరిస్థితులలో వారి దర్శనార్థము వచ్చే ఆగంతుకులకు వేళాపాళలుఏర్పాటుచేయడం చాలా అవసరంగా, తప్పనిసరిగా కనిపించింది. ఏమాత్రం ఎక్కువసేపు మాటలాడినా గాంధీజీకి చాలా అలసట కలుగుతుంది కాబట్టి ఆగంతుకులు దయచేసి వచ్చినపని త్వరత్వరగా ముగించుకొని వెళ్లితే చాలా సహాయంచేసినవారౌతారు."

"ప్రస్తుతం ఆదుర్దాకు కారణ మేమీలేదు"

అలహాబాదు, మే 7:

సర్పూగారు ఈరోజున తిరిగి గాంధిగారికి ఈ క్రిందివిధంగా ఒక తంతి పంపినారు: "దయయుంచి తమ దేహస్థితి నితంతిమూలంగా తెలుపండి. ఆరోగ్యం తిరిగి సంపూర్ణంగా కోలుకొనేవరకూ పనిపాటులేవీ పెట్టుకోవద్దు. ఆ పునరారోగ్యలాభంకోసం మేమంతా మనఃపూర్తిగా భగవంతునిని ప్రార్థిస్తున్నాము."

"కొంత బలహీనంగా కనిపిస్తున్నా, గాంధీగారు ఉల్లాసంగానే ఉంటున్నారు. ప్రస్తుతం ఆదుర్దాకు కారణమేమీ లేదు"

గాంధీగారి దేహస్థితిని తెలుపవలసినదిగా సర్ తేజబహదూరు సప్రూగారు ఇచ్చిన తంతికి ప్రత్యుత్తరంగా భాకర్సేవతి ఇచ్చిన జవాబు ఇది. విడుదలయి వచ్చింది మొదలుకొని గాంధీజీ ఈ భాకర్సేవతి యింటనే బసచేస్తున్నారు.

ఆగంతుకులకు విధీ, విరామంలేదు

పూనా, మే 7:

ఈ రోజున నిన్నటికంటె ఎక్కువ తండోపతండాలుగా ఆగంతుకులు గాంధీగారి దర్శనార్థం వచ్చినారు. వారిలో ముఖ్యులు: శ్రీ విజయలక్ష్మీపండిట్, కె. యం. మున్షీదంపతులు, హరిసింగు దంపతులు, గాంధీగారి ఆంతరంగిక మిత్రులైన అబ్బాస్ త్యాబ్జీగారి కూతురు కుమారి త్యాబ్జీ, పెరిన్ జేన్ కాప్టెనుపతి, దాదాభాయి నారోజీ మనుమరాలైన కుమారి కె. నారోజీ, చెరసాలల ఇన్‌స్పెక్టరు జనరలైన కర్నల్ ధందారీ, ఆయనసతి, ఎ. రామచంద్రన్ నంపూరులు, ఖాదీవస్త్రాల ప్రతినిధులున్ను, వీరి నందరినీ గూడ నిలిచినందులకు గాంధీగారు చాలా సంతోషపడినారు. దేశంలోని వివిధభాగాలను గురించిన విశేషాలూ, వివరాలూ, ప్రపంచంలో జరుగుతూవస్తూవున్న వివిధఘటనల వివరాలూకోసం ఆయన చాలా అన్వేషణచేసిరి.

ఒక్కొకనివచ్చినగడువు మీరాకూడా వున్నారని డాక్టరుసుశీలానాయరుగారు సాధ్యమైనంతమేరకు హెచ్చరించింది. కాని ప్రతివారి గాంధీజీ అక్కడ వచ్చి ఆ వేళకు వచ్చజెప్పుతూనే ఉండినారు. దర్శనాన్ని అపేక్షిస్తూ చీటీ పంపుకొన్న ప్రతివారినీ మాటీరవలెనని గాంధీగారు చాలా ఆత్రపడ్డారు. అస్సాము పరిస్థితి లలోని పస్థితి, ఆరకాన్‌రంగము, యుద్ధపు యుద్ధము, రష్యనువిజయములు, అధినివేశ ప్రధానుల మహాసభ, పంజాబు రాజకీయాలు—ఇవీ గాంధీగారు చాలా నేపు నూలువడకుటతో గడపుతున్నారు. ఈరోజు సాయంకాలము ఆయనవద్దకు వెళ్లియుండిన ఒక న్నేహితుడు అలసట లేకుండా ఒక జండు కానుకొని నూలు వడకమని సలహా చెప్పినాడట. "అబ్బే! అది వీలు పడదు. హర్షాన్ని వడకవలసిందే. లేకపోతే నూలు నాణ్యంగా రాదు." అని గాంధీగారు ఆ న్నేహితునికి సమాధ

నోటిఫికేషను

ఈ రాష్ట్రము వెలుపలనుండి

మద్రాసు రాష్ట్రమునకు యింకియన్ మిల్లుస్డ్, నూలు దినుసుల పేటెంటులు దాఖలు చేయవలసిన సందర్భమున 22-4-44 తేదీనమొదలు 28-4-44 తేదీన గనున్న ప్రచురించిన ప్రకటనల విషయములో పేటెంటెంట్లను దాఖలుచేయవలసిన ఆఖరు తేదీ 12-5-44 వరకు హెచ్చింపబడినవి. బట్టలు, నూలువస్త్రములను ఇందు మూలమున తెలియపరచనైనది

ఎస్. వెంకటేశ్వరన్,
ప్రావిన్షియల్ టెక్స్‌టయిల్ కమీషనరు.

10-వ వారము

వెల్లింగ్టన్

ఫోన్ : 2394. మౌంట్‌రోడు.

టమిల్‌నాడు టాకీస్‌వారి

చెంచులక్ష్మి

ప్రదర్శనాలు మామూలే.

కుష్ఠు, బొల్లివగైరా

మహిమచ్చలు, సెగ, సవాయిగ్యాంగులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి&కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

నల్లచర్మాన్ని అందవర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిప్పుడు ననసీకంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

ఆంధ్రవైద్యసమ్మేళనం

స్థిరవాసమునకు భూదానము

ఏలూరులో జరిగిన స్థాయిసమితి సమావేశమునందు శ్రీ చావలి మహాదేవశాస్త్రిగారు (ఆయుర్వేదవైద్యులు, స్థాయిసమితి సభ్యులు) ఆంధ్రవైద్య సమ్మేళన కార్యస్థానమునకు 400 ల గజముల నివేశన స్థలమును ధర్మముగా నిచ్చుటకు తమ సదభిప్రాయమును తెలియచేసినారు.

వీరి యీ ప్రోత్సాహము సమ్మేళనాభివృద్ధికి, భావికార్యస్థానములకును మార్గదర్శియగునా! నేటికి '27' సంవత్సరములుగా నడుచుచున్న ఒక గొప్ప సంస్థకు స్థిరావాసము లేకపోవుట గమనింపతగిన విషయము. ఇప్పుడైనను శ్రీ మహాదేవశాస్త్రిగారి త్యాగమును దృష్టియందుంచుకుని ఇందుకు కావలసిన సకల విషయములందును సహాయ సంపదతో ఐకమత్యమున తోడ్పడుభారము, ఆంధ్ర ఆయుర్వేదవైద్యులయందు గలదు.

కార్యస్థాన విషయమును వసతులను గూర్చియు కావలసిన సలహాలను అభిప్రాయములను ఆంధ్ర ఆయుర్వేద వైద్యపోషకులు తెలియచేయ గోరెదము.

శతావధాని, వేదాల తిరుమల
వేంకటరామానుజస్వామి,
అధ్యక్షుడు - బ్రాహ్మీపేట, గుంటూరు.

వివాహము

కడప, మే 6:

శ్రీ యస్. రంగారెడ్డి ఎం. ఎల్. ఏ. గారి పుత్రుడైన శ్రీ చంద్రశేఖర రెడ్డిగారికిని, చిలమకూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ యస్. పాపిరెడ్డిగారి పుత్రికయగు శ్రీమతి మంగమ్మగారికిని ఈదినము కడపలో శ్రీ రంగారెడ్డిగారి గృహములో వివాహము వైభవముగా జరిగినది. అనేకమంది పురప్రెద్దలువచ్చి వధూవరులను ఆశీర్వదించిరి.

టీ రోజ్

వాడుక కనువైన

స్నానపు సబ్బు

స్నానానికి సమయమైనప్పుడు చిన్నపిల్లలు, నవ్వుతూ పిల్లికూనలాగా ఆడుతుంటారు. కాని "టీరోజ్" సబ్బు చేతులోనుంచి జారిపోదు. తెలివిగాచేయబడినదాని ఆకారం తల్లి చేతిలో సరిగ్గా అమరును. దానిపై వైపు, పుబ్బెత్తుభాగము రుద్దుటకు అనుకూలంగా నుండును.

"టీరోజ్" సబ్బు బిడ్డల మృదువైన చర్మానికి ప్రశస్తమైనది. అది రుద్దిన కొలది నురుగువచ్చి, మురికినిపూర్తిగా పోగొట్టును. నేడే ఒక బళ్ళ తెచ్చుకొనుడు.

అన్నిచోట్ల అమ్మబడును.

Bombay Soap Factory
ESTD. 1904.
Office & Showroom —
105, Abdul Rehman St., BOMBAY.

గుంటూరు మండల బియ్యపు వర్తకులు

స్థాయి సంఘసమావేశము

తెనాలి, మే 6: పైడిమావేశము నిన్న మధ్యాహ్నం 3 గం. శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో శ్రీ యెలవర్తి శ్రీరాములు దొరగారి అధ్యక్షతను జరిగింది. గుంటూరు నుండి రావుబహదూరు తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠి, అరవపల్లి వెంకటరావు గారు, తదితర వర్తక ప్రముఖులు సభకు వచ్చారు. ప్రస్తుతపరిస్థితులను గురించి చాలాసేపు చర్చించి ఈ దిసవ తీర్మానాలు చేశారు.

(1) సంఘసభ్యులు తెల్లరు జిల్లాకలెక్టరు గారి వుత్తర్వులను అమలుపరచాలనియు, అట్లు అనుసరించనివారిపై తగినచర్య తీసికొనుటకు స్థానికింగ కమిటీవారికి అధికార మొసంగుచు తీర్మానించుచున్నారు

(2) స్థాయిసంఘసభ్యులందరు వారి వారి ఏర్పాటులోగల మిల్లువర్తకుల కందరికి తెలియజేసి జిల్లాకలెక్టరుగారి వుత్తరువులు అమలు పరచవలెనని కోరుటకు తీర్మానించుచున్నారు.

(3) కలెక్టరుగారి ఉత్తరువుల ప్రకారం బియ్యం అమ్ముటకు తగిన ధాన్యం మార్కెట్టుకు రాక యంత్రాలయములు పనిచేయ లేకపోవుచున్నవి. అందువల్ల ప్రజలకు తిండికి బియ్యంలేక యిబ్బందికరముగా నున్నది. ఆలస్యమునుచో చాలా ఆలజడికి కారణమౌను గాన జిల్లాకలెక్టరు గారు వెంటనే ధాన్యం సప్లయిచేసి మిల్లులు పనిచేయులాగున చేసి ప్రజా జీవితమునకు బియ్యం దొరుకులాగున చేయ కోరుచు తీర్మానించడమైనది. (స్వ. వి.)

గుంటూరు జిల్లా ముస్లిమ్‌లీగు సభ

తెనాలి, మే 6:

గుంటూరుజిల్లా ముస్లింలీగు సభ తెనాలి సత్యనారాయణ టాకీసు హాలులో మహమ్మద్ అబ్దుల్ సత్తార్ సాహెబు (జనరల్ మర్చంట్ గుంటూరు)గారి అధ్యక్షతను జరిగింది. వివిధ తాలూకాల నుండి 60 మంది ప్రతినిధులు వచ్చారు. యస్. మహబూబు సాహెబు (జిల్లాలీగు అగ్రసైనికుడు)గారు తమ రిపోర్టును చదివారు సాయంకాలం 3 గంటలకు మరల ప్రతినిధుల సమావేశం జరిగింది. అబ్దుల్ సలాం సాహెబ్ బి. ఎ., బి. ఎల్ ,గారు సభాధ్యక్షత వహించారు. ముస్లిమ్‌లీగ్ సంఘావశ్యకతను గురించి చాలామంది మాట్లాడారు. ప్రస్తుతం చేయనింగు సమయములో అన్నిచోట్ల ముస్లిమ్ వర్తకులనుగూడ ఏర్పాటుచేస్తూ సమస్తాలనుగూడ వారికి ఏర్పరచాలనియు, గుంటూరుజిల్లాబోర్డులో రిజర్వ్‌సీట్లులో స్థానాలు ముస్లిములకివ్వవలెననియు, జిల్లాలో అన్నిచోట్ల విడివిగా లీగుసంఘాలు స్థాపించాలనియు తీర్మానించారు. ఈ క్రింది వారిని అగ్రసైనికు కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు. సయ్యద్ మహబూబ్, అబ్దుల్‌కరీమ్, అల్లాబక్షుగార్లు. (స్వ. వి)

నల్లూరి రాజయ్యచౌదరిగారి పెరోలు పొడిగింపు

తెనాలి, మే 6:

నల్లూరి రాజయ్య చౌదరిగారికి అనారోగ్యముగానున్న కారణమున వారి పెరోలు ఒక నెలరోజులు పొడిగింపబడెను. వారు ప్రస్తుతం తెనాలిలో నుండి మందు పుచ్చుకొనుచున్నారు.

తెనాలిలో భాస్కరరావు నాయుడు పార్కు

తెనాలి, మే 6:

తెనాలి మారీసుపేటలో కాగ్గు స్థాంధుర్దన్న స్థలమును తెనాలి మునిసిపాలిటీవారు తీసికొని ప్రయాణికుల సౌకర్యార్థము పెద్దదిచేయుటకును, బస్సులునిలుచుటకును తగినవసతిని కల్పించి మిగతాస్థలములో జిల్లాకలెక్టరుగారను శ్రీ భాస్కరరావునాయుడుగారి పేరతో వొక పార్కు వేయుటకును తీర్మానించిరి.

రాజోలు

మే 2: గడచిన 29, 30 తేదీలలో రాజమండ్రి సహకార సంఘముల లో డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యస్. రామారావునాయుడుగారు రాజోలు తాలూకాలో తమ సంచారమును ముగించుకొని 1 వ తేదీని రాజమండ్రికై బయలుదేరినారు. 29 వ తేదీని చింతలపల్లి కోఆపరేటివు స్టోర్సు శ్రీ కలగర సుబ్రహ్మణ్యం చౌదరి (డిస్ట్రిక్టుమునసబు)గారు, తెరిచిన సందర్భములో శ్రీ రిజిస్ట్రారు పాల్గొన్నారు. 30 వ తేదీని పేకెట్టి పాలెంలో జరిగిన కొబ్బరి ఉత్పత్తివారుల సంఘపు ప్రాథమిక చర్చలలో శ్రీ రామారావు నాయుడుగారు పాల్గొన్నారు. ఆసాయంకాలము జరిగిన రాజోలు కోఆపరేటివు స్టోర్సు వార్షికోత్సవ సమావేశములో, (1) రేషనింగు అవరణములో నిపసించు భూస్వాములు, ఈ జిల్లాలో వారి స్వంతభూములు ఎచ్చటయుండినను, అచ్చటనుండి వారికి నిర్ణయింపబడిన ధాన్యము ప్రమాణమును ఏ విధమైన నిర్బంధములు లేక తెచ్చుకొనుటకు వీలుగా బోర్డువారు అనుమతి ఇవ్వవలెననియు; ఇప్పుడు కడప రేషనింగు అవరణములోను సప్లయి కాబడు బియ్యములో నాలుగవభాగము బియ్యము నూకలు దినుమతి చేయుచుటకు ఏర్పాటు గావింపవలెననియు; తెలిసిన్న జొన్నలు, రాగులు మొదలగు ధాన్యములకు దినుమతి అనుటకు ఏర్పాటు చేయవలెననియు జిల్లా కలెక్టరు గారిని కోరుచూ తీర్మానములు అంగీకరింపబడెను.

నెల్లూరుజిల్లా ఉపాధ్యాయసంఘం

పరనీయాంశాల గురించి చర్చ

నెల్లూరు, మే 5:

నెల్లూరు జిల్లా ఉపాధ్యాయ సంఘసమావేశము నేడు వి. ఆర్. కాలేజీ భవనములో శ్రీ యం. యస్. రాఘవన్‌గారి అధ్యక్షతక్రింద జరిగినది. యస్. యస్. యల్. సి. పాఠ్యప్రణాళికల పాఠ్యాంశములలోని త్యజింపు విషయమై చర్చజరుగగా శ్రీ ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు మాట్లాడుచు ఏ పరనీయాంశములకైనను త్యజింపవలసిన అవసరము లేదనియు, అంగ్లములోని ప్రణాళికను త్యజింపవలయునని యు చెలిపిరి. శ్రీ వి. యస్. వెంకటనారాయణ, శ్రీ కే. రాజరత్నం, శ్రీ కే. వి. శివరావు, శ్రీ క్రిష్ణరావు, శ్రీ సి. వి. నరసింహరావు, శ్రీ గిద్దలూరు సుబ్బరావుగారలు చర్చలో పాల్గొనిరి.

తరువాత నెల్లూరు డిస్ట్రిక్ట్ టీచర్స్‌గిల్డ్ కార్యనిర్వాహకుల ఎన్నికలు జరిగినవి. శ్రీ యం. యస్. రాఘవన్‌గారు అధ్యక్షులుగను, శ్రీ కే. రాజరత్నం (సి. ఏ. యం. హైస్కూల్), శ్రీ కనుపర్తి సుబ్రహ్మణ్యం (బోర్డు హైస్కూలు, నెల్లూరు కావలి) గారలు ఉపాధ్యక్షులుగను శ్రీ వి. యస్. వెంకటనారాయణ (సెంట్‌పీటర్స్ హైస్కూలు నెల్లూరు) శ్రీ యం. హనుమంతరావు, (బుచ్చిరెడ్డిపాళెం హైస్కూలు) గారును కార్యదర్శులుగను, శ్రీ కే. రామనాథశర్మ (వి. ఆర్. హైస్కూల్ నెల్లూరు)గారు కోశాధ్యక్షులుగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

పెదగొల్లపాలెం సభలు

బందరు, మే 6:

బందరుతాలూకా ఆంధ్రమహాసభ, బందరుతాలూకా గ్రంథాలయ మహాసభ 6 వ తేదీన జరుగునని లోగడ ప్రచురించబడినది. ఆ తారీఖునుండి ఆ సభలు 11 వ తేదీ జరుగునట్లు మార్చబడినవి. ఆంధ్రదేశ గ్రంథాలయ సేవక మహాసంఘ కార్యవర్గ సమావేశము కూడ ఆ నాడే అచ్చట జరుగును. ఒ వి

గుంటూరులో సంస్కరణవివాహం

మే 5: మద్రాసు అడ్వకేటు శ్రీయుత టి. యస్. రామారావు (గుంటూరుజిల్లా వాస్తవ్యులు బ్రాహ్మణులు) ఈ శనివారాలపేటలో శ్రీయుత సీతారామయ్యగారి కూతురు శ్రీమతి సరోజినీదేవి (కళావంతులు కులము) (4 వ సం॥ ఎం. బి. బి ఎస్.) వివాహము చేసుకొనిరి. శ్రీయుత పాలపర్తి నరసింహముగారు, "రిజిష్టరు" పెండ్లి చేశారు. శ్రీ రామరావుగారి బంధువర్గము గాని, ఆచారముకల బ్రాహ్మణులురాలేదు. బ్రాహ్మణ సంఘములోని నవీన యువకులు హాజరై, వధూవరులను దీవించారు. సాయంకాలము వివాహసందర్భమున "తేనీటి" విందొసంగబడెను.

ఆహారసమస్య

గుంటూరు, మే 5:

ఆహారసమస్య విషయమై జిల్లాకలెక్టరుగారు తీవ్రముగా ఆలోచించుచున్నారు. నిన్న సహకార సంఘపు డిప్యుటి రిజిస్ట్రారు, కో ఆపరేటివు సంఘాధ్యక్షులతో కలెక్టరు (శ్రీ టి. భాస్కరరావు) చాలసేపు మాట్లాడారు. పత్రికా ప్రతినిధులతో కూడా చర్చించారు. ఆహారసంఘ సభ్యుల అభిప్రాయము ప్రకారము 10 మోరములకంటె గుక్కువ పండించిన వారినుండి వడ్లు వసూలుచుకొని గుంటూరు మిల్లులో బియ్యము చేయించవలెనని కమిషనరుగారు అనుకొనుచున్నారని తెలియుచున్నది.

తెనాలిలో రేషనింగు ఏర్పాట్లు

తెనాలి, మే 6:

తెనాలిలో మే నెల 21 వ తేదీ నుండి రేషనింగు ప్రారంభింపబడును. 14,000 ల రేషనింగు కార్డులు మాత్రము ప్రాయబడుచున్నవి. 3 డిపోలు కోఆపరేటివ్ స్టోర్సు తరఫున ఏర్పాటు గావింపబడినవి. మిగతా 22 డిపోలు అన్ని వార్డులలోను ఏర్పాటు గావింపనున్నారు.

కడపలో రేషనింగు

కడప, మే 6:

కడప రేషనింగు ఆఫీసరుగారైన శ్రీ వి. యస్. వెంకటాచారిగారి అధ్యక్షత క్రింద సమావేశమైన రేషనింగు సలహా సంఘ సమావేశములో, (1) రేషనింగు అవరణములో నివసించు భూస్వాములు, ఈ జిల్లాలో వారి స్వంతభూములు ఎచ్చట యుండినను, అచ్చటనుండి వారికి నిర్ణయింపబడిన ధాన్యము ప్రమాణమును ఏ విధమైన నిర్బంధములు లేక తెచ్చుకొనుటకు వీలుగా బోర్డువారు అనుమతి ఇవ్వవలెననియు; ఇప్పుడు కడప రేషనింగు అవరణములోను సప్లయి కాబడు బియ్యములో నాలుగవభాగము బియ్యము నూకలు దినుమతి చేయుచుటకు ఏర్పాటు గావింపవలెననియు; తెలిసిన్న జొన్నలు, రాగులు మొదలగు ధాన్యములకు దినుమతి అనుటకు ఏర్పాటు చేయవలెననియు జిల్లా కలెక్టరు గారిని కోరుచూ తీర్మానములు అంగీకరింపబడెను.

ఆంధ్రకళామండలి చెన్నపురి

ఆంధ్ర కళామండలి యాజమాన్యమున శనివారంనాడు శ్రీ జి. జాషువకవిగారు "ఆంధ్ర కవిత్వయోగము గూర్చి ఉపన్యసించిరి. శ్రీ జె. నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించిరి.

జాషువాగారి ఉపన్యాసములోని సారాంశములు:—కవిత్వము యెలాగు వుండాలంటే ఛందస్సు ప్రధానమైనది కవిత్వం గాజేరదు. మనము తీసుకొన్న పోటోను భద్రపరుచుటకు చట్టము అద్దము వేసి పోటోను బిగించుచున్నాము. అలాగే కవి చెప్పిన అభిప్రాయములు సరిగా భద్రపరచుటకు యేర్పడినది ఛందస్సు. కవి సామాన్యుల వలెనే తిరుగుచుండును. ఐతే ఒక్కొక్కప్పుడు అతని మనస్సునందు భావములు పొంగును. వాల్మీకి వెంట్టి మొదట క్రౌంచమిథునము కిరాతునిచే చంపబడుటను చూచి యేడ్చెను. అదియె కవిత్వానికి బీజంగా మారింది." కార్యదర్శి సుబ్బనరసయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గా. హరిసర్వోత్తమరావుగారి ఉపన్యాసం

ఆంధ్రకళామండలి చెన్నపురి యాజమాన్యాన వాల్టాక్సరోడ్డులో నుండు చోటాదాస్ పరమానందదాస్‌వారి హాలులో మే 17 వ తేదీన సాయంత్రం 5 గంటలకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు "సాహిత్యచక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు" అనువిషయముపై, శనివారం మే 20 న 3 గంటలకు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "ఆంధ్రభాష నాగరికత"ను గురించి ఉపన్యాసము నిత్తురు.

క్షామనివారణ కేంద్రం కేసులు

చిన్నకొత్తిలి క్యాంపు వుద్యోగి సాక్ష్యం

ఆదవాని, మే 6: మొన్న మే 4 వ తేదీన స్పెషల్‌కోర్టులో క్షామనివారణ కేంద్రముల కేసులో చిన్నకొత్తిలికి క్యాంపువుద్యోగి హెచ్. రంగసాధాచార్యులుగారు సాక్ష్యమిచ్చిరి. వీరుగాక మరిముగ్గురు సాక్షులుకూడా విచారింపబడిరి.

పనుల ఏజెంటు మురుగయ్యగారు ఈ కేసులో సాక్ష్యం ఇవ్వరాదని, అతని సాక్షులనుండి తొలగించ వలసిందని ముద్దాయితరఫు ప్లీడరుగారు వాదించిరి.

తీర్పు తరువాత ఇవ్వబడునని ప్రకృతమున సాక్ష్యము ఇవ్వబడవచ్చుననీ మేజస్ట్రేటుగారు చెప్పిరి.

వర్కసు ఆడిటరు రామమోహనరావుగారు సాక్ష్యమిచ్చుచూ 1, 2, 3 ప్రతివాదులు ఏకీభవించి 85 మంది పనివాండ్రు ఉండగా 86 గురు అని తెలిపి 0 4-6 హెచ్చుగా తీసుకొనిరని తెల్పిరి. క్షామకాం సర్కిల్ ఇన్‌స్పెక్టరు డి. శ్రీనివాసులనాయుడుగారు, సాక్ష్యమిచ్చుచు జిల్లాకలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు వుత్తరువుల మేరకు ముద్దాయిలపై చార్జిషీటు దాఖలుచేసితిమని చెప్పిరి.

తరువాత 1 వ ముద్దాయి బడేసాహెబ్, 1,2,3,4 ప్రతివాదులు రామమోహనరావు, కృష్ణస్వామి అయ్యంగారు, శ్రీరంగనాథాచార్లు, డి శ్రీనివాసాచార్లుగార్లు విచారింపబడిరి.

5 వ తేదీ విచారణ

పి. సి. 15/44 కేసులో ముద్దాయిలు అగు పి. మురుగయ్య, పి. అమీర్ అలీ, జాకబ్, తిమ్మారెడ్డి, కాశిరెడ్డి గార్లపై మరియొక కేసు పెట్టబడెను. ఉట్ల, దగానేరముల క్రింద స్పెషల్ మేజస్ట్రేటు కేశవరావుగారి ఎదుట విచారణ 5 వ తేదీ ప్రారంభమైనది

క్షామ కేంద్రములలో జరిగు అత్యాచారములను కనుగొనుటకును, పోలీసువారికి సాయపడుటకును 43 మే 17 నుంచి 43 నవంబరు 23 వరకు స్పెషల్ డ్యూటీ మీద శ్రీ రామమోహనరావుగారు నియమింపబడిరి. ఈ కాలములో 2 లక్షల 50 వేల రూపాయిలు క్షామ కేంద్రములలో ఖర్చు పెట్టబడినవి.

8-7-43 వ తేదీన మొదటి ముద్దాయి పనుల ఏజంటుగాను, రెండవ ముద్దాయి మేస్త్రీగానూ, 3, 4, 5 ముద్దాయిలు పెద్దగుగను చిన్నకొత్తిలి క్షామకేంద్రము నందు పనిచేసినియూ జూలై 8 వ తేదీన రెండవ ముద్దాయి, 25, 30, 31 మస్టారు పనిచేయకున్ననూ, పనిచేసినట్లు కూలీ సొమ్ము పుచ్చుకొని దుర్వినియోగపరచిరని చెప్పిరి.

ఈ ముద్దాయిలు ఫామిన్ క్యాంపులో పనిచేసి రనియు రెండవ ముద్దాయి 43 జూలై 8 వ తేదీన తీసుకొన్న డబ్బుకు వౌచరు ఇచ్చినాడనీన్నీ చార్జి ఆఫీసరు రంగనాథాచార్లుగారు సాక్ష్యమిచ్చిరి.

భారత వైమానికదళానికి వెంటనే కావలెను



శరీర పుష్టి కలిగి బయటపని చేయటానికి యిష్టపడే యువకులకు ఉత్సాహమును కలిగించు రెండు ముఖ్యమైన ఉద్యోగాలు యిచట చూపబడినవి.

సర్విస్ పోలీస్ మెన్, ఫిజికల్ ట్రెయినింగు యిన్‌స్ట్రక్టర్లు మిక్కిలి భాగ్యతతో ప్రవర్తించాలి. మంచి శిక్షణ అధికారం చలాయించే శక్తి వారికుండాలి. భారత వైమానికదళంలోయివ్వబడే మంచి ట్రెయినింగు వారిని తమ ముఖ్యమైన పనులకు సమర్థులుగా చేస్తుంది. ఈ ఉద్యోగాలకు నమ్మకమైన ప్రవర్తనకలిగినవారినే తీసుకుంటారు. అభ్యర్థులు బాగా శరీరపుష్టి కలిగివుండాలి. ప్రవేశించేటప్పుడు వారికుండవలసిన కనీసపు విద్యా యోగ్యత ఆరవతరగతి. ప్రారంభపు ట్రెయినింగులో వారికి నెలకు రు 40/-లు యివ్వబడును. ట్రెయినింగు అయిన పోలీసువారికి ప్రత్యేకజీతం యిస్తారు.

భారతవైమానిక దళంలో పనిచేసే వారందరికి, మంచి జీతంతోపాటు, దుస్తులు, పుష్టిగల ఆహారం, నిపుణుల వైద్య సహాయం, యింకా అనేక సౌకర్యాలు కన్సెషనులు యివ్వబడును. ఉచితంగా ప్రయాణం చేయటానికి వారెంటులతో కావలసినంత శెలవుగూడ యిస్తారు. ప్రమోషను, జీతంలో హెచ్చింపు, వారివారి చురుకుదనము, సమర్థతమీద ఆధారపడి వుండును. నిరంతర సమర్థత, నాయకత్వానికి తగిన లక్షణాలు వుండే వైమానికులు కమీషన్డు ర్యాంకులలో చేరటానికి గూడ అవకాశం వున్నది. భారత వైమానిక దళంలో ఆఫీసర్లను ర్యాంకులలో నుండియే 40% సెలెక్టుచేసికోబడెదరు. అందరికి సమానంగా అవకాశం వుంటుంది.

భారతవైమానిక దళంలో సర్విస్ పోలీస్ మన్‌గా గాని, ఫిజికల్ ట్రెయినింగు యిన్‌స్ట్రక్టరుగా గాని పనిచేస్తే, మీ జీవిత కాలమంతా మీలో చొరవబుద్ధి, శిక్షణ, భాగ్యతలేర్పడుతవి మీ భవిష్యజ్జీవిత విజయానికి యీ లక్షణాలు అత్యావశ్యకమైనవి. యుద్ధానంతరము లభించే అవకాశాలకు తయారుగండి.

భారతవైమానిక దళంలో మంచి జీతం గల ఉద్యోగాలు సంపాదించవలెనని కోరు యువకులు యిష్టపడే సర్విస్ పోలీస్ మెన్‌గా గాని, ఫిజికల్ ట్రెయినింగు యిన్‌స్ట్రక్టరుగా గాని చేరటానికి దరఖాస్తు చేసుకోవాలి.

యువకులకు సరియైనది ఐ.ఏ.ఎఫ్.

service of youth I.A.F

దిగువ తెలిపిన జాబితాలో ఏ రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు.

దక్షిణపు యేరియా

పబ్బాక్ రోడ్,
బెంగుళూరు.

పుదుప్పేట లైన్సు,
మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

అవనాసిరోడ్,
కోయంబత్తూరు.

మధురరోడ్,
తిరుచునాపల్లి.

భారత్ బిల్డింగ్,
కైవ్వేస్టేషన్‌రోడ్, తిరువేంద్రం.

"సోరాబ్ మేనర్",
బందరురోడ్, బెజవాడ.

శ్రీరామవర్మ క్లబ్ బిల్డింగ్సు,
యెర్నాకులం.

వేదీయ 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక సిద్ధక్షేత్రములు భక్తులను దాసులను సేవించి నిజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాలీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి దివ్యరచనం నిచ్చారు. దళపరికాలు. కాలికోలైండు. రు. 6-0-0 ముందే పంపి వైలుట్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, ఆంధ్రదేశము.

పునర్యౌవనం పొందేదెట్లా?



రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునుండే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A P M.) P. B. 41, DELHI.
స్టాకిస్టులు:అప్పాఅండ్ కో., చైనాబజారు, మద్రాసు.

స్వస్తికా బ్రాండ్ బండ్లబైరులు

టోంగా రబ్బరు

శిశువు మృదుచర్మమంత పట్టిగా వుండి, కెమ్మనిస బాలతో సేలికగా నుండును.

వాటితో మీ టోంగా మెత్తగా నడిచును.

అవి చాలకాలంగా దివ్యంగా పనిచేయును. ఖరీదు చౌక.

మీ టోంగా బండి పైభాగమునకు యీ బ్రాండ్ పైరును అమర్చుకొనుడు.

నగుడసేలమీదను మెత్తని సేలమీదను సమంగా నడచును.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్స:

బసంత్ గోకుల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

గొప్ప భారతీయ తాంత్రికయోగి

జ్యోతిషుడు, హస్త సాముద్రికుడు

అరవజార్జి చక్రవర్తిగారిచే, గొప్పగా ప్రశంసింప బడినవారు



రాజ జ్యోతిషి, జ్యోతిష - శిరోమణి, పండిత రమేశచంద్ర భట్టాచార్య, జ్యోతిషార్ణవ, ఎం. ఆర్ ఎ. ఎస్. (లండన్) అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వారు, ప్రపంచ ఖ్యాతిగాంచిన అఖిల భారత జ్యోతిష శాస్త్రసంఘ అధ్యక్షులు, ప్రస్తుతం కలకత్తాలో నున్నారు.

జ్యోతిషం ద్వారా భవిష్యత్తును చెప్పుటలో వీరికిగల శక్తి, గ్రహబల బలమును రూపుమాపువారి అద్భుత విధానాలు, వ్యవహార చిక్కులలో జయము కలుగునట్లు చేయువారి శక్తి, క్షయ, ఉబ్బసము, మూలవ్యాధి, అతిమూత్రం, ఇంద్రియవ్యాధులు, కష్టతమమైన మానసిక వ్యాధులు, మూర్ఛ, అపస్మారము, తదితర అన్నారకాల స్త్రీలవ్యాధులు—వంధ్యత్వము, బాధకరమైన ఋతువ్యాధులు వగైరా మొండివ్యాధులను నయము చేయుటలో వారి అమేయప్రభావము, జగద్విదితమే.

ఇండియాలోని ఎందరో ప పాలనాధికారులు, హైకోర్టు జడ్జీలు, జిల్లా జడ్జీలు, కమీషనర్లు, అడ్వకేటు జనరల్సు, నవాబులు, రాజులు, మహారాజులు మున్నగు వారు, ఇంగ్లాండు, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాను, మొదలుగాల దేశాలలో విశ్వవిఖ్యాతులైన మహాపురుషులు, యీ పండితుని అద్భుత కార్యాలకు స్వయంగా ప్రశంసా పత్రముల నొసంగి యున్నారు.

నిరాశ చెందిన వారందరు, పండిట్ జీయొక్క జ్యోతిషప్రభావాన్ని పరీక్షించి చూడవలసినదిగా కోరబడుచున్నారు.

3 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంలేనిచో—డబ్బు వాపసు.

ధనద కవచం లేక రోత్సుచైత్తు తాయెత్తు

దీనిని ధరించినవారు కొద్దిశ్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్ని సురించైనా తలచుచున్నంత మాత్రాన, అది, నిరాలస్యంగా చేకూరుతుంది. లక్ష్మీదేవి వారి యింట్లోనే చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, సంపద, దీర్ఘాయువు, కోరు ప్రతిఫలము చేకూర్చును. దరిద్రుణ్ణి రాజుగాజేయును. వెల రూ. 7-10. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది. రు. 29-11-0.

బగలముఖి కవచం

ఈ కవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల సాపకము పొందగలరు. ఇది మీశత్రువులను జయించుటకు తోడ్పడును. అంతేగాక దీని ధరించినవారు తమ కోరికలను పొందుదురు. సివిలు, క్రిమినల్ వ్యాజ్యములలో గెల్పొందుదురు. దీనిప్రభావము అమేయం. అపాయములకు రక్షణ. వెల రూ. 9-2. ప్రత్యేకపుది శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది రూ. 34-2-0 బావాలోకేనును గెలిచిన బావాలోకుమార్ యీ కవచాన్ని ధరించిరి.

వశీకరణ (మోహినీ) కవచం

దీనిని ధరించినచో అందరు చెప్పుచేతులలో నుందురు. వెల రూ. 11-8. ప్రత్యేకపుది, సత్వర ప్రయోజనకారి. రూ 34-2-0.

షరా:—మా సొసైటీ, పండిట్జీగారలపేర్లు, అడ్రెసు బాగా గమనించండి. లేకపోతే మీరు మోసపోతారు. మా తాయెత్తులపేర్లు, మా ప్రకటనల విషయములు అనుకరింపబడుచున్నవి. ఈ విషయములైన ఫిర్యాదులు విశేషంగా మాకు వస్తున్నవి. జాబులు, డబ్బు, వగైరాలన్నియు సరాసరి హెడ్డాఫీసుకే పంపవలెను.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.)
(Estd. 1907 A. D.)
(The biggest and most reliable & Oldest Astrological Society with magnificent Library in India and the Far East)
HEAD OFFICE:—105, (A.P.) Grey Street, "Basanta Nivas" Sri Sri Nabagraha and Kali Temple) Calcutta. Phone B. B. 3085.
BRANCH OFFICE:—47, Dharamtola Street, Calcutta, Phone Cal. 5742.
LONDON OFFICE:—Mr. M. A. Curtis, 7-A, Westway, Raynes Park,
మాకు జాబులు ఇంగ్లీషులో సరిగా హెడ్డాఫీసుకే వ్రాయవలెను.



ఇటలీలో మిత్రరక్షణలు

గండ్లుకలుగజేయుటకు శత్రువు వ్యర్థప్రయత్నం

లండన్, మే 7:

ఇంగ్లాండును డి జర్మనీమీదికి సాగుచున్న పెయ్యి బాంబర్ల దాడులవలె ఇటలీ నుండికూడా ప్రతిగంటా రుమేనియాలోని శత్రు లక్ష్యాలమీద పెయ్యి విమానాల దాడులు సాగింపబడుగలవని సూచనగా తెలుస్తున్నది

మిత్ర విమానాలు నిన్నరాత్రి బుకారెస్టుపై ధాడి జరిపెను. 48 గంటలలో యిది నాల్గవదాడి మిత్రవిమానాలపై శత్రువు విమానఘ్న శతఘ్నులను తీవ్రంగా ప్రేల్చెను. చాలా పోరాట విమానాలు కూడా మనవాటిని అటకాయించెను.

మన విమానాలు శత్రు ప్రతిఘటనను లక్ష్యంచేయకుండా ముఖ్యమైన లక్ష్యాలను సూటిగా బాంబుచేసి పెద్దమంటలను లేపెను.

రుమేనియా ముఖ్యపట్టణము అనేక రైలుమార్గాలకు కేంద్రమైయున్నది. అదీగాక ప్లోయెస్టీ నూనెగోట్టాలు వచ్చే మార్గాల కూడలిస్థలమైకూడా యున్నది. ఇంకా అయిదు ముఖ్య స్థలాలనుకూడా మిత్రవిమానాలు బాంబుచేసెను.

బుకారెస్టుకు 75 మైళ్లు ఉత్తరంగా బ్రాసావులో ఒక శత్రువైమానిక ఫ్యాక్టరీకి బాంబులు తగిలి తినులబడెను. కాంపినా మీద అనేక జర్మను పోరాట విమానాలను మిత్రవిమానాలు క్రిందికి కూల్చెను.

ఇటలీలో జర్మను మెట్టసేనలు ఆంజియో సముద్రాగ్రమునకూ కాసినో రంగములోను మిత్రకుటుంబ శ్రేణులందు కొద్ది సేపు గండ్లను కలుగజేసికొని మిత్రసేనలు తిరుగుదాడులుచేసి శత్రు సేనలను వాటి యథాపూర్వకమైన స్థానాలకు నెట్టివేసెను.

ఇతర రంగాలలో సామాన్య పహారాచర్యలు శతఘ్నుల సంఘర్షణలు జరిగెను.

మిత్రవిమానాలు బుకారెస్టు నేగాక బ్రాసావు, టర్ను, సెవెరిన్, పిటెస్టి, క్రాయువా, కాంపినాలందలి రైల్వేలక్ష్యాలను మంచి ఫలితాలతో దెబ్బతీసెను. 8 శత్రువిమానాలు నష్టమైనవి. 14 మిత్ర విమానాలు కన్పించలేదు.

జర్మను సైనికపటములు

స్వీడెను అనమ్మతికి జర్మనీ సమాధానము

స్టాక్‌హోం, మే 7:

ఒకనావలో స్వీడెను దేశ పటములు కనబడెను. ఈ పటములను జర్మను సైనికాధికారు లెచ్చటికో పంపుచుండిరి. ఇందు విషయమై స్వీడెను తెలిపిన అసమ్మతికి జర్మనీ పంపిన సమాధానము స్టాక్‌హోంలో నందజేయబడెనని నమ్మకమైన తావులనుండి తెలియుచున్నది. ఇతర రంగముల యందలి తమ సైనికులకు ప్రతిదేశము సైనికసంబంధమగు పత్రములనుపంపుట మామూలేనని యీ మామూలు ప్రకారము పటములను పంపుచుండిరనియు ప్రత్యుత్తరములో కలదని తెలియుచున్నది. (రాయిటరు)

20 వేల మిలియను డాలర్లు

మిత్రదేశములకు అమెరికా సహాయము

న్యూయార్కు, మే 7:

మిత్రదేశముల పరస్పర సహాయము విషయమై అమెరికా ప్రభుత్వ సలహాదారుడైన చార్లెస్ డెన్బీగారు ఈక్రింది ప్రకటన గావించిరి:—

అరువు, కవులు పద్ధతినుసరించి 1941 సం॥ మార్చినుండి 1943 సం॥ డిసెంబరువరకు అమెరికా చేసిన సహాయం మొత్తం 20 వేల మిలియను డాలర్లు. ఇప్పుడు నెలకు ఒకవేయి మిలియను డాలర్ల చొప్పున సహాయము పంపబడుచున్నది.

ఇందుకు బదులు మిత్రదేశములు అమెరికాకు పంపు సహాయము 1943 సం॥ అంతమునకు 2 వేల మిలియను డాలరులగునని అంచనా వేయబడుచున్నది. దీనిలో చాల భాగము బ్రిటను పంపెను. ఆస్ట్రేలియా 892 మిలియను డాలర్లు న్యూజిలాండు దాదాపు 92 మిలియను డాలర్లు, భారతదేశము 116 మిలియను డాలర్ల, సహాయము గావించెను. సంఖ్యలు సూచించు దానికంటె మిత్రదేశములు చేసిన సహాయము యెక్కువ. రూటర్

లోయాంగ్ కినుచూపుమేరలో జపాను సేన

చుంకింగ్, మే 6:

జపాన్ సైనికులు లోయాంగ్ నగరానికి కనుచూపుమేరలోకి వచ్చేశారు. ఈ నగరం ఇదివరకు 6 పర్యాయములు చైనా రాజధానినగరంగా వుండినది. యుద్ధప్రయత్నానికి అతి ముఖ్యమైన లుంగై రైలు మార్గంలో లోయాంగ్ వున్నది.

పసిఫిక్‌లో మిత్రవ్యూహం

ప్రధాని కర్టిన్ హెచ్చరిక

లండన్, మే 8:

ఆస్ట్రేలియా ప్రధాని జాన్ కర్టిను బి బి సి. లో ప్రసంగిస్తూ ఆదివారంరాత్రి ఇలా తెలియుచేశాడు.

"హిట్లర్‌ను ముందు ఓడించవలసిన అవసరమనే అంశాన్ని ఆస్ట్రేలియా అంగీకరిస్తున్నది. జపానును ఓడించడానికి వివిధ మిత్ర రాజ్యాల సంయుక్త కృషి అవసరమని ఆస్ట్రేలియా హెచ్చరిక చేస్తున్నది. పసిఫిక్ యుద్ధం ఎడ్కువకాలం జరగకుండా, యూరప్‌లో యుద్ధం సాగిస్తూనే, పసిఫిక్‌లోకూడా మిత్రరాజ్యాలు ఏకమై కొంతవరకు కనిష్ఠకృషిని సాగించవలసి వుంటుంది. ఈ అంశాన్ని అధికారిక రాజ్యాల ప్రధానులు అంగీకరించారు. కామన్వెల్తు రాజ్యాల వ్యవహారాలలో ఆస్ట్రేలియాకు ఎంత ప్రధానస్థానం వున్నదీ మిగతా కామన్వెల్తు రాజ్యాలు గ్రహించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం కోరుతున్నది."

యెంచెంగ్ ఆక్రమణ

చైనాలో జపానుసేనల విజయం

చుంకింగ్, మే 7:

పైపింగ్-హాంకో రైలుమార్గంపై పురోగమనం సాగిస్తున్న జపాను సేనలు చెంగ్‌చోకు 85 మైళ్ళు దక్షిణంగా వున్న యెంచెంగ్ అనే పట్టణాన్ని పట్టుకొన్నది. ప్రస్తుతం యుద్ధం యెంచెంగ్‌కుపశ్చిమంగా జరుగుచున్నది. దక్షిణ హోనాన్ రాష్ట్రంలో రైలుమార్గంవెంట ఉత్తరదిశగా పురోగమిస్తున్న శత్రుసేనలను చైనావారు క్షియోషాన్ ప్రాంతంలో సిన్యాంగ్‌కు 40 మైళ్లు ఉత్తరంగా అడ్డగించి నిలిపారు. లూయాంకుకు తొమ్మిదిన్నరమైళ్లు దూరంలో మిగతా శత్రుసేనలుకూడా అరికట్టబడినవి. లూయాంగ్ చెంగ్‌చోకు 70 మైళ్లు పశ్చిమంగావున్నది.

ముసోలినీ కుమారుని అరెస్టు (?)

జూరిక్, మే 7:

సేనలనుండి పారిపోయి వచ్చిన వారికి సహాయము చేసినందుకుగాను ముసోలినీ కుమారుడు విట్టోరియో అరెస్టు చేయబడెనని రాయబారవర్గముల ద్వారా వచ్చిన నమ్మకమైన వార్తలు తెలుపుచున్నవి. అతడు రోములో అరెస్టయ్యెనని బాసిల్ నిక్రిటెనుపత్రిక రోము విలేఖరి చెప్పుచున్నాడు. రోంపత్రిక లీ విషయమై ప్రస్తావింపనేలేదు. రాయిటరు.

జపాన్ యుద్ధంలో ఆఖరుఘట్టం

సమీపించిందని చైనా అధికారుల అభిప్రాయం

చుంగ్‌కింగ్, (టపాద్వారా)

చైనాప్రభుత్వం ఇకమీదట విద్యార్థులను ఉన్నతవిద్య నభ్యసించుటకు విదేశాలకు పంపకుండుటకు నిశ్చయించుకొనిన మాట నిజమేనా యని చైనావిద్యాశాఖాధికారిని ప్రశ్నింపగా "నిజమే" అంటూ ఇలా చెప్పారు:

"యుద్ధయొక్క ఈ ఆఖరుఘట్టంలో మనం కీలైనంత అర్థ, అంగబలమును సమీకరించుట, అంతిమవిజయమున కత్యంతప్రధానమైన దని చైనాప్రభుత్వం అభిప్రాయపడుచున్నది. కనుక, ప్రస్తుతంలో విద్యార్థులను గాని, సాంకేతిక విద్యా నిపుణులను గాని విదేశములకు పంపకుండుటకు చైనాప్రభుత్వం నిశ్చయించుకొన్నది."

120 లక్షల ఇళ్లు కావాలి

చైనా రక్షణార్థుల నివాసానికి

చుంగ్‌కింగ్ (టపాద్వారా) పదిహేను రాష్ట్రములలో 84,000,000 చైనా రక్షణార్థులకు నివాస మేర్పరచుటకు 120 లక్షల క్రొత్త గృహములు కావలసియున్నవని చైనా-అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంఘం చైనా ప్రభుత్వం తయారుచేసిన లెక్కలను ప్రకటించింది. ఇందుకుగాను 35846 టన్నుల మేకులు, 35,000 టన్నుల ఇతర ఇనుపసామగ్రి, 1000,000 టన్నుల వడ్రంగి పరికరములు, 10 సిమెంటు తయారుచేయు యంత్రములు, 2,000,000,000 ఘన అడుగుల కలప కావాలనికూడా ఈసంఘం తెలియజేసింది. ఒక కలపమాత్రం చైనాలో లభిస్తుంటే ఇతర సామగ్రి అంతా దిగుమతి కావాల్సినదేననీ చైనాప్రభుత్వం తెలిపినదట!

బ్రిటిష్-అమెరికను నూనె సమస్య పరిష్కారము

న్యూయార్కు, మే 8:

అమెరికా అంతర్రాష్ట్ర వాణిజ్య కమిషనుగారు లండను నందలి గొప్ప బ్రిటిషు అధికారులతో జరిపిన సంభాషణలమూలకముగా బ్రిటిషు అమెరికను నూనె సమస్య పరిష్కారమైనదనియు, బాడీ అరేబియాలోనుండి నూనెగోట్టాల మార్గమును సరిచేయుట అవసరమనియు న్యూయార్కు సంజే న్యూస్ ప్రకటించుచున్నది. అంతర్జాతీయ నూనెసంస్థల విషయమై యిదివరకున్న యేర్పాట్లపై చర్చిపేయు ఒప్పందికి గాలించుకొనబడుననియు, రబ్బరు, సీసము మున్నగు ప్రధాన వస్తువుల సేకరణకు, పంపకమునకు ఈ యేర్పాటు సంబంధించి యున్నదనియు పత్రిక ప్రకటించిన వార్త తెలుపుచున్నది. రాయిటర్.

శత్రుస్థానంపై మిత్ర విమానదాడి

కలకత్తా, మే 6:

ఇంఫాల్ రంగంనుంచి మే 4-వ తేదీన వచ్చినవార్త ఒకటి ఇలా తెలియజేస్తున్నది: హరికేన్ బాంబర్ జబ్బానికి చెందిన పైలాటులు మిత్రసేనలకు 50 కజాల దూరంలోవున్న ఒక శత్రుస్థానంపై జయప్రదంగా దాడులు జరిపారు.

పొలెలోపు 7 లేక 8 మైళ్ల దూరంలోవున్న ఒక మిట్టప్రదేశాన్ని వశపరచుకున్నారనీ, అంచేత మిత్రధూళలదళాలకు విమానసహాయం కావాలనీ హెచ్చరిక వచ్చింది. మిత్రసేనలు బాయొనెట్టుతో దాడి జరిపి శత్రువును తికమకపరిచినది. మిత్రవిమానాలు మొత్తం ఈ దాడులలో 120 టన్నుల బాంబులు వేసెనని. పురోగమనం సాగిస్తున్న మిత్రసేనలకు సహాయంగా మిత్రవిమానాలు కొన్ని గ్రామాలపై దాడులు జరపవలసివచ్చింది.

మదరాసు ధరలు

మదరాసు, మే నెల 8:—

నేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎత్తుకొస్తే గిడ్డంగులు) శ్రేష్ఠరకం మెషినవస్త్ర కిడ్డ మద్రాసు ధరలు 72-0-0 నుండి 73-0-0 ఆఫ్రికా 70-3-0: 71-0-0 చేదుపెనగ: నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగండి) 1 కి తక్కువరకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేర్పాలు ప్రత్యేకవహ 164-0-0 టు 165-0-0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1 కి 17-0-9 కొబ్బరి కాయలు (ఏలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొనడాదేశి 95-0-0. 105-0-0: అమదమ (మిల్ తిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగండి 11 వ రకం 205-0-0:

చక్కెర: కాస్పూరు 45-12-9. 48-14-3. బంగారు. వెండి: పవరను 1 కి (మిల్లరధర) 52-8-0 పెద్దబంగారు తులం 76 0-0: పేరువెండి తులము 100 కి (రెడి) 139-4-0: తులంవెండి 1 కి 1-7 0.

సేల్సుబాస్సు, ప్రత్యేకం. (కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10పౌ॥ కట్ట) 14-10-0: 40 నెం కామధేను (10పౌ॥) 21-12-0: 60 నెం పడువీడు (5 పౌను) స్టాకులేదు 60 నెం యువన్. కొబారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5పౌను. స్టాకులేదు 80 నెం పడువీడు (5 పౌనుల) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులవద) 29-2-0: 100 నెం పడువీడు స్టాకులేదు. డిటో యితర రకాలు స్టాకులేదు.

కావలెను

ఆంధ్ర యూనివర్సిటీ - గుంటూరు

ఆంధ్ర యూనివర్సిటీ గర్లు హాస్టలు లకు బాగా విశాలమైన ప్రత్యేకగృహము 1944 జూన్ 15 వ తేదీనుండి కావలెను ఇంటిలో యెలెక్ట్రిక్ యేర్పాట్లు వుండి, విశాలమైన వంటగది, భోజనశాలతో 20 మంది బాలికలకు సరిపోవునదిగా వుండవలెను. మనకులు తెలియపరచుచు, గదుల కొలతలు పక్కనాలతో ఒక రస్సెచ్చి పంపి, రిజిస్ట్రారుగారికి వ్రాసికొనుడు.

అంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.

వై. ఎం. సి. ఏ. బిల్డింగ్సు,
9 అర్మేనియన్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.
ఫోన్: 4498.

1943 సం॥కు పని దాటిపోట్టుట, అనారోగ్యమును పోగుట సహాయము అడ్డెన్సులు సంబంధించిన విద్యార్థులకు కావలసిన సహాయము ఆఫీసులో 1944 మే 12 వ తేదీ ఉ॥ 4.30 గం॥లకు జరుగును. కాబట్టి యీ విషయమునం పత్రికాముఖంగా ఎల్లరు సరు సహాయపడుటకు విన్నపము కోరుచున్నాము.

టి. వి. యతిరాజులు శెట్టి, బి.ఏ.,
గౌ॥ కార్యదర్శి.

బొంబాయి హైకోర్టుకు కొత్త చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ, మే 7:

సరబుల్ సర్ సెవర్డ్‌స్టోన్ (బొంబాయి చీఫ్ జస్టిస్) గారి ప్రభుత్వం చేసిన ప్రమాద విచారణ సంఘ్యక్షుడుగా నయమించిరి. వీరు ఈ విచారణ సంఘంలో పనిచేసినంతకాలం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ హాలాల్ బెకిసన్‌దాస్ కనియా గారిని గవర్నర్ జనరల్ నియమించాడు.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం

ప్యాసింగ్ షో

వాడండి



ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అని వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 2½ అణాలు.

VPSC/80

వాళ్లకు సరియైన బలవర్ధక ఔషధం కావాలి

పండ్లైన వర్ధత పండ్లైన మంది కనక పెరియకపోతే బిడ్డల్ని పెంచటం మహావిసుగు పుట్టిస్తుంది. అలంబిక్‌వారి "గ్రైప్ క్యూర్" ఈ విసుగులను లేకుండా చేస్తుంది. బిడ్డలకు విసుర్పాహము, నిరాడు కలిగించే అతిర్కము, కడుపునొప్పి, కడుపులో పూరు మొదలైన చిన్న చిన్న జబ్బులు అన్నిటికీ అలంబిక్ వారి "గ్రైప్ క్యూర్" వాడుడు. పండ్లు వచ్చే కాలంలో అలంబిక్ "గ్రైప్ క్యూర్" వినియోగపడటమే కాక పేగులో నొప్పులను నివారించి వంటి బిడ్డకు మంచి ఉపశమనం విస్తుంది.

"గ్రైప్ క్యూర్" సహాయంతో అనేకమంది తమ పిల్లల్ని ఆరోగ్యవంతంగానూ, పుష్టాహవంతంగానూ పెంచగలుగుతున్నారు. పిల్లల విషయంలో వాడు దీనిమీదనే ఆధారపడతారు.

అలంబిక్ గ్రైప్ క్యూర్

అలంబిక్ కెమికల్ వర్కు, కంపెనీ లిమిటెడ్, బరోడా.

AL. 200—Telugu

నాకో రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

(వైద్యులకు, యితర పారిశ్రామిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)

చేతితొడుగులు హోసులు-అన్ని సైజులు-హార్డ్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలక్ట్రికియల్ చేతితొడుగులు, గర్జిల్ చేతితొడుగులు, యెనీమా, స్టైతస్కోపు ట్యూబింగులు, గ్యాస్కెట్లు, అన్నిసైజులు, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.